RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: మల్లె నాగిరెడ్డి



**2లో**

## దిగొస్తున్న బంగారం ధర



**2లో**

## బతికున్నంత కాలం వారసుడి ఊసెత్తను

నల్గొండ | హైదరాబాద్ | సంపుటి : 3. సంచిక :170 | మార్చి 03 సోమవారం 2025 | పేజీలు 8 | వెల: రూ. 1.00 | epaper.manasakshi.in



# తెలంగాణకు సమస్య మోదీ కాదు..
# కిషన్‌రెడ్డి తోనే



**బీఆర్ఎస్, బీజేపీ నేతల తప్పుడు మాటలు నమ్మొద్దని.. ఆ పార్టీలు కలిసి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వనపర్తిలో పలు అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సభలో ఆయన మాట్లాడుతూ.. "ఇందిరమ్మ ప్రభుత్వంలో ఒకేసారి రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశాం. 50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. పథకాలు అమలు చేయడం లేదని ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీ నేతలకు వాతలు పెట్టాలి" అంటూ వ్యాఖ్యానించారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. రైతు భరోసా డబ్బులు బ్యాంక్ అకౌంట్లలో జమ చేశామని సీఎం పేర్కొన్నారు.**

- కృష్ణా జలాల్లో 511 టీఎంసీలు
- ఏపీకి ఇచ్చింది ఆయనే
- రాష్ట్ర ప్రజలపై కిషన్‌రెడ్డి పగబట్టారు
- వనపర్తిని అభివృద్ధి పథంలో నిలిపే బాధ్యత నాది
- ప్రజాపాలన-ప్రగతిబాట సభలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ :తెలంగాణకు నువ్వేం చేశావని నన్ను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. వరంగల్‌లో ఎయిర్‌పోర్టు నేను కష్టపడి తెస్తే.. తానే తెచ్చానని ఆయన అంటున్నారు. మెట్రో విస్తరణ, మూసీకి నిధులు రాలేదంటే.. ఆపింది ఆయనే కదా.. ఆయన కడుపు నిండా అసూయ, కుళ్లు పెట్టుకుని కాళ్లలో కట్టె పెట్టే పనులు చేస్తున్నారు. కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ హైదరాబాద్‌కు వచ్చి అభివృద్ధి పనులపై సమీక్షిస్తే ఈ ప్రాంత ఎంపీ అయిన కిషన్‌రెడ్డి ఎందుకు డుమ్మా కొట్టారు? మెట్రోను మేడ్చల్ వరకూ పొడిగించాలని ఆ సమావేశంలో ఈటల అడిగింది నిజం కాదా? కర్ణాటకలో ప్రతిపక్షంలో ఉన్న భాజపా నేత శోభ మెట్రో విస్తరణకు అనుమతి తీసుకువెళ్లారు. చెన్నై మెట్రోకు నిర్మలా సీతారామన్ అనుమతిచ్చారు. కానీ హైదరాబాద్ మెట్రో విస్తరణకు కిషన్‌రెడ్డి అడ్డుపడుతున్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ఆయన ఇంటికి వెళ్లి మరీ అడిగాను. తెలంగాణకు ఏదీ రాకపోవడానికి సమస్య మోదీ కాదు. రాష్ట్రానికి ఏమైనా ఇవ్వాలని ప్రధానికి ఉంది. కానీ కిషన్‌రెడ్డి ఎందుకు అడ్డుపడుతున్నారో తెలియడంలేదు. కృష్ణా జలాల్లోని 811 టీఎంసీల్లో 511 టీఎంసీలు ఏపీకి తీసుకెళ్లవచ్చంటూ.. నాడు కేసీఆర్ పెట్టిన సంతకం తెలంగాణ రైతుల పాలిట యమపాశమైందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. రాయలసీమకు నీటిని తరలించడానికి కేసీఆర్ కారణం కాదా అని ప్రశ్నించారు. నాడు పోతిరెడ్డిపాడు సామర్థ్యం పెంచి వై.ఎస్. సీమకు నీరు తీసుకెళితే.. తరువాత ఆయన కుమారుడు జగన్ ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాటి తెలంగాణ సీఎం కేసీఆర్ ప్రగతిభవన్‌కు పిలిచి పంచభక్ష్య పరమాన్నాలు పెట్టి రాయలసీమ ఎత్తిపోతలకు పునాదులు వేయలేదా అని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. కేసీఆర్

మిగతా 2లో

## నేరాల్లో.. అప్పుల్లో
# రైజింగ్



హైదరాబాద్:తెలంగాణ రైజింగ్ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటున్నారని, కానీ నేరాల్లో.. అప్పుల్లో ఆ రైజింగ్ కనిపిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఎద్దేవా చేశారు. శనివారం బీఆర్ఎస్ చేరికల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వంపై, రేవంత్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీకి కొత్త ఇంచార్జి వస్తే సమావేశం పెట్టారు. ఆ మీటింగ్‌లో సీఎం రేవంత్ మూడు ఆణిముత్యాల్లాంటి మాటలు చెప్పారు. మంచి మైకులో చెప్పాలని.. చెడు చెవిలో చెప్పాలని ఆయన అన్నారు. మైక్‌లో చెప్పడానికి రేవంత్ రెడ్డిచేసిన మంచి ఏం లేదు. ఆయన చేసిన చెడు చెబితే చెవుల నుంచి రక్తం కారుతుంది. జనం కాంగ్రెస్‌ను.. రేవంత్‌ను తిట్టుకుంటున్నారు అని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్ కొత్త ఇంచార్జి మీనాక్షి నటరాజన్ నా బ్యాగులు మోయవద్దని అంటున్నారు. కానీ, ఆమె వాస్తవాలు తెలుసుకోవాలి. మీ పక్కన కూర్చున్న రేవంత్ రెడ్డి బ్యాగులు మోసి ఇక్కడికి వచ్చారు. రేవంత్ రెడ్డికి టింగ్,టింగ్ అంటే నచ్చదు. అందుకే రేవంత్ రెడ్డి టకీ,టకీ మని పైసలు పడతాయని అన్నారు. మరి ఇప్పటి వరకు ఎవరికైనా టకీ,టకీ మని పైసలు పడ్డాయా?. పదిశాతం ఖర్చు పెడితే శ్రీశైలం జలాలు చేవెళ్లకు వచ్చేవి కానీ రేవంత్ రెడ్డికి ఇష్టం లేక చేయడం లేదు. కమీషన్లు రావనే ఉదేశ్యంతోనే పాలమూరు, రంగారెడ్డి పూర్తి చేయడం లేదు. మూసీ వలన జరిగే లాభం ఎంత. కమీషన్ల కోసమే మూసీ అనే రంగుల సినిమా చూపుతున్నారు. మూసీతో 50-70 వేల కోట్లు కమీషన్లు తీసుకొని ఢిల్లీకి మూటలు పంపి సీఎం కుర్చీని కాపాడుకోవాలని రేవంత్ రెడ్డి చూస్తున్నారు. నీళ్లు పాతాలానికి వెళ్లాయి నిధులు ఢిల్లీకి పోతున్నాయి.తెలంగాణ రైజింగ్ అని రేవంత్ రెడ్డి అంటున్నారు. కానీ, ఆ రైజింగ్ క్రైమ్ రేట్‌లో, అప్పుల్లో కనిపిస్తోంది. ఆత్మహత్యల్లో రైజింగ్, ఆటో డ్రైవర్ల ఆత్మహత్యల్లో రైజింగ్. గురుకుల పాఠశాలల విద్యార్థుల మరణాల్లో రైజింగ్. కేసీఆర్ అప్పులు తెచ్చి మరీ ఆస్తులు సృష్టించారు.

మిగతా 2లో

## ముస్లింలతో కలసి బీ ఎల్ ఆర్ ప్రత్యేక నమాజ్



**మిర్యాలగూడ, మార్చి 02, మన సాక్షి:**

పవిత్ర రంజాన్ మాస ఉపవాస దీక్షలు ప్రారంభోత్సవం సందర్భంగా ఆదివారం ఉదయం 5:30 గంటలకు మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం చిన్న మజీద్ నందు ముస్లిం సోదరులతో కలసి ఎమ్మెల్యే భక్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక నమాజ్ చేశారు ఈ సందర్భంగా వారికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# వరుణ్ అదరహో..
## కివిస్ను తిప్పేశాడు

**250.. దుబాయ్‌లో అంత తేలికైన లక్ష్యమేమీ కాదు. కానీ సీనియర్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ ముందుండి నడిపించడంతో లక్ష్యం దిశగా అడుగులేసింది కివీస్.**



**ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు ఎదురే లేదు. ఆడిన మూడు మ్యాచ్‌లూ నెగ్గిన రోహిత్‌సేన ఆధిపత్యాన్ని చాటింది. ఆదివారం గ్రూప్-ఎ మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో బలమైన న్యూజిలాండ్‌ను ఓడించింది. మొదట భారత్ 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ (79బీ 98 బంతుల్లో 4ఐ4, 2ఐ6) సత్తా చాటాడు. హార్దిక్ పాండ్య (45), అక్షర్ పటేల్ (42) కూడా ఉపయుక్తమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. మ్యాట్ హెన్రీ (5/42) భారత్‌ను కట్టడి చేశాడు. ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వరుణ్ చక్రవర్తి (5/42) విజృంభించడంతో కివీస్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌటైంది. విలియమ్సన్ (81బీ 120 బంతుల్లో 7ఐ4) ఒక్కడే పోరాడాడు.**

2లో

## నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

ఏర్పాట్లు పూర్తి .
పటిష్టమైన
బందోబస్తు



2లో





# నేరాల్లో.. అప్పుల్లో రైజింగ్

మరి ఈ ఏడాదిలో లక్షా 50 వేల కోట్ల రూపాయలు అప్పు చేసి రేవంత్ ఏం సాధించారు?.రేవంత్ రెడ్డి హైడ్రా పెట్టింది నా కోసమే. అధికారంలోకి వచ్చి 15 నెలల తర్వాత ఇంకా కేసీఆర్ ను తిట్టుకుంటూ బ్రతుకుతావా?. అన్ని చూసుకోకుండా ఆగం,ఆగంగా కమీషన్ల కోసం పనులు ప్రారంభించారు. ఎనిమిది మంది చిక్కుకుంటే.. సహాయక చర్యల పేరుతో మంత్రులు చాపల కూరలు తింటున్నారుకేసీఆర్‌మన ఇంట్లో పెద్ద మనిషి,బాపు లాంటోడు కాబట్టే ప్రజలు గుర్తు తెచ్చుకుంటున్నారు. కేసీఆర్ దళంలోకి.. గులాబీ వనంలోకి కార్తీక్ రెడ్డిని ఆహ్వానిస్తున్నాం. రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయి. త్వరలోనే కార్తీక్ ఎమ్మెల్యే అయ్యి అసెంబ్లీలో అడుగుపెడతారు. కేసీఆర్ కు తెలంగాణపై ఉండే ప్రేమ కాంగ్రెస్,బీజేపీకి ఒక్క శాతం అయినా వుంటుందా?.ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచి ఏం చేసింది?. ఒక్క రూపాయి ఇవ్వని బీజేపీ నేతలు ఓట్లు ఎట్లా అడుగుతారు?. దేవుని పేరు చెప్పి ఓట్లు అడుగుతారా?. మనల్ని మనం ఓడించి.. మంది ముందు దరఖాస్తు పెట్టే పరిస్థితి వచ్చింది. పంచాయతీ ఎన్నికలు అయినా పార్లమెంట్ ఎన్నికలు అయినా ఎగరాల్సింది గులాబీ జెండానే. కాంగ్రెస్ వాళ్లు ఓట్ల కోసం వచ్చి మిమ్మల్ని మోసం చేస్తారు.. జాగ్రత్త" అని కెటీఆర్ అన్నారు.



# తెలంగాణకు సమస్య మోదీ కాదు.. కిషన్‌రెడ్డి తోనే

పాలమూరు ద్రోహి అని దుయ్యబట్టారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసే ఇందిరమ్మ మహిళా శక్తి తదితర పథకాలను ఆదివారం వనపర్తిలో సీఎం రేవంత్ ప్రారంభించారు. వివిధ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు హాజరైన ఆయన స్థానిక పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాళ్లను ప్రారంభించారు. రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 50 మంది ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీ వర్గాల మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన 'ప్రజాపాలన-ప్రగతి బాట' సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవితలు నన్ను.. సీఎం పదవి నుంచి దిగుతావా లేదా అని అడుగుతున్నారు. మా పాలమూరుకు మీరు నీళ్లు తెచ్చారా? పదేళ్లుగా మీరు ప్రాజెక్టులు కడితే ఇక్కడి నుంచి వలసలు ఎందుకు ఆగలేదు? భాక్రానంగల్ నుంచి నాగార్జునసాగర్ వరకూ, శ్రీశైలం నుంచి శ్రీరాంసాగర్ వరకూ మా చెమటతో కట్టాం. మీరు నిర్మించిన ప్రాజెక్టు ఏదైనా ఉందా..? ఆర్డీఎస్ ప్రాజెక్టు ఎందుకు ఎండిపోయింది? ఎస్ఎల్‌బీసీ గతంలో కాంగ్రెస్



సర్కారు మొదలుపెట్టి 32 కిలోమీటర్ల తవ్వకం పూర్తిచేస్తే.. మిగిలిన పనులు భారాస పాలనలో నిలిపివేశారు. ఆ కారణంగానే నేడు టన్నెల్ కుప్పకూలి.. 8 మంది గల్లంతయ్యారు. ఈ పాపం కేసీఆర్‌ది కాదా? భారాస పాలనలో బడి పిల్లల యూనిఫాంలు కుట్టే పనుల్ని పెద్ద కంపెనీలకు ఇచ్చి కమీషన్లు తీసుకున్నారు. ఇప్పుడు పాఠశాలలు, హాస్టళ్లలో 1.30 కోట్ల జతల దుస్తులు కుట్టించి ఇచ్చే వ్యాపారం మహిళలకు ఇచ్చాం. 4.50 లక్షల ఇళ్లు పేద ఆడబిడ్డల పేరుమీద ఇస్తున్నాం. గత పదేళ్ల భారాస పాలనలో స్వయంసహాయక సంఘాలు నిర్వీర్యమయ్యాయి. మేం వాటికి రూ.వేల కోట్లు అందించి అభివృద్ధిపథంలో నడిపిస్తున్నాం.

# బతికున్నంత కాలం వారసుడి ఊసెత్తను



లఖ్‌నవూ: బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధ్యక్షురాలు, ఉత్తర్‌ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి తన మేనల్లుడు ఆకాశ్ ఆనంద్‌ను పార్టీకి సంబంధించిన అన్ని కీలక పదవుల నుంచి తొలగిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఉన్న ఆకాశ్ తండ్రి ఆనంద్‌కుమార్‌తోపాటు రాజ్యసభ సభ్యుడు రామ్‌జీ గౌతమ్‌ను బీఎస్పీ జాతీయ సమన్వయకర్తలుగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే తాను బతికున్నంత కాలం పార్టీలో తన రాజకీయ వారసుడంటూ ఎవరూ ఉండబోరని సంచలన ప్రకటన చేశారు. గతేడాది కూడా ఆకాశ్‌ను పార్టీ బాధ్యతల నుంచి తప్పించి, ఆ తర్వాత తన రాజకీయ వారసుడిగా మాయావతి ప్రకటించారు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే బతికుండగా వారసుడి ఊసెత్తనని నొక్కి చెప్పారు. లఖ్‌నవూలో ఆదివారం జరిగిన బీఎస్పీ ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారు. మార్చి 15న నిర్వహించనున్న పార్టీ వ్యవస్థాపకుడు కాన్షీరామ్ జయంతి వేడుకలకు సంబంధించిన ప్రణాళికలను వివరిస్తూ.. ఆయన సిద్ధాంతాలను పార్టీ ఎప్పటికీ నిబద్ధతతో పాటిస్తుందన్నారు. తనకు పార్టీయే ముఖ్యమని, ఆ తర్వాతే కుటుంబమని అన్నారు. పార్టీ విధానాలకు హాని కలిగించేలా తన పేరును ఎవరైనా దుర్వినియోగం చేస్తే వెంటనే తొలగిస్తానని స్పష్టం చేశారు. బీఎస్పీని రెండు వర్గాలుగా చీల్చి, బలహీనపరిచే ప్రయత్నం చేసిన ఆకాశ్ మామ అశోక్ సిద్ధార్థ్‌ను ఈ నియమానికి అనుగుణంగానే గత

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

నల్గొండ, మార్చి 02, మనసాక్షి :

వరంగల్ -ఖమ్మం- నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు 3 తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుంది. అంతకుముందు ఉదయం 7 గంటలకు అభ్యర్థులు వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ ఓపెన్ చేయడం జరుగుతుంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పోలైన ఓట్లు 24139

కౌంటింగ్ 25 టేబుల్ లపై జరుగుతుంది ఒక్కో టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, ఒక మైక్రో అబ్జర్వర్, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్లు ఉంటారు

అంతేకాక 20 శాతం రిజర్వు సిబ్బంది ఉంటారు

మొత్తం 150 మంది సిబ్బంది టేబుళ్ల పై కౌంటింగ్ కోసం ఉండగా, మరో 200 మంది సిబ్బంది కౌంటింగ్ సమయంలో సహకరించేందుకు ఉంటారు. మొత్తం( 350 )మంది సిబ్బంది ఓట్ల లెక్కింపులో పాల్గొంటారు .

(250) మంది పోలీస్ సిబ్బంది కౌంటింగ్ విధులు నిర్వహిస్తారు .

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు 3 దశలలో జరుగుతుంది .

మొదటి దశలో రో- ఆఫీసర్ల ద్వారా బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్ల అకౌంట్ తో సహా స్ట్రాంగ్ రూమ్ నుండి టేబుల్స్ మీదికి తీసుకురాబడతాయి

రో- ఆఫీసర్లు ప్రతి 5 టేబుళ్లకు కలిపి ఒకరుంటారు

బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూమ్ నుండి వచ్చిన తర్వాత కౌంటింగ్ స్టాఫ్ బాలెట్ బాక్స్ లను కౌంటింగ్ ఏజెంట్లకు చూయించి వాటికి సీలు ఉన్న సంగతిని నిర్ధారిస్తారు

ఆ తర్వాత ఏజెంట్ల ఎదురుగా సీలు ఓపెన్ చేసి బ్యాలెట్ బాక్స్ లోని బ్యాలెట్ పత్రాలను ట్రేలలో వేయడం జరుగుతుంది . బ్యాలెట్ పత్రాలను ఫారం- 16 ద్వారా సరిచూసుకోవడం జరుగుతుంది




బ్యాలెట్ బాక్స్ లోని బ్యాలెట్ పత్రాలు బ్యాలెట్ పేపర్ అకౌంట్ తో ట్యాలి అయిన తర్వాత కౌంటింగ్ ఏజెంట్ల సంతకం తీసుకోవడం జరుగుతుంది

ఆ తర్వాత 25 బ్యాలెట్లు కలిపి ఒక బండిల్ గా కట్టడం జరుగుతుంది దాని తర్వాత బండిళ్లుగా కట్టిన బ్యాలెట్ పేపర్లను ఆర్ఓ టేబుల్ వద్ద ఉన్న ట్యాబులేషన్ టీముకు పంపించడం జరుగుతుంది ట్యాబులేషన్ టీము పరిశీలన అనంతరం బ్యాలెట్ పేపర్లను సరైన విధంగా మిక్స్ చేసేందుకు డ్రం ఇన్చార్జి కు పంపడం జరుగుతుంది

ఈ ప్రక్రియ 8 బ్యాచులు గా జరుగుతుంది.

25ఐ 8 =200 పోలింగ్ కేంద్రాలు

రెండవ దశలో ప్రారంభ కౌంటింగ్ ముగిసిన తర్వాత డ్రం ఇన్చార్జీలు ఒక్కో టేబుల్ కు వెయ్యి బ్యాలెట్ పత్రాలను కౌంటింగ్ కోసం పంపడం జరుగుతుంది.

మొదటి రౌండులో ప్రాధాన్యత ఓట్లు మాత్రం అభ్యర్థుల వారిగా లెక్కించడం జరుగుతుంది

ఈ రౌండ్ లోనే చెల్లిన, చెల్లని ఓట్లను లెక్కించడం జరుగుతుంది

మొదటి విడత ఓట్ల లెక్కింపు పూర్తయిన తర్వాత 25 బండళ్లుగా అభ్యర్థుల వారీగా కట్టడం జరుగుతుంది

అనంతరం ఈ బండిళ్లను మరోసారి ట్యాబులేషన్ టీముకు పరిశీలన నిమిత్తం పంపడం జరుగుతుంది.

టేబుల్ వారీగా బ్యాలెట్ పత్రాలను పరిశీలించిన మీదట పీజియన్ హెూల్ ఇన్చార్జి లకు పంపడం జరుగుతుంది పీజియన్ హెూల్ ఇన్చార్జీలు అభ్యర్థి వారిగా బ్యాలెట్ పత్రాలను 25 టేబుళ్లు స్వీకరించడం జరుగుతుంది

అన్ని టేబుల్లకు అభ్యర్థుల వారిగా బ్యాలెట్ పత్రాలు వచ్చిన తర్వాత పిజన్ హెూల్ ఇన్చార్జిలు బ్యాలెట్ పత్రాలను సంబంధిత అభ్యర్థుల మెయిన్ పార్సిల్ కవర్లో పెట్టడం జరుగుతుంది

చెల్లని ఓట్లు అన్నింటిని ప్రత్యేక కవర్లో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# దిగొస్తున్న బంగారం ధర



హైదరాబాద్ :బంగారం కొనాలనుకునేవారికి శుభవార్త..బంగారం ధరలు దిగొస్తున్నాయి. గత రెండు రోజులుగా బంగారం ధర స్వల్పంగా తగ్గుతూ వస్తోంది. ఆదివారం (మార్చి 2) పసుపు లోహం(బంగారం) ధర 210రూపాయలు తగ్గింది. 10గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర(తులం) రూ. 86వేల 793లకు చేరింది. అదే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం (తులం) రూ. 190 లు తగ్గి రూ. 79వేల 573కి చేరింది. గతవారం రోజులు గోల్డ్ రేట్ తగ్గుతూ పెరుగుతూ వస్తుంది. 24 క్యారెట్ల బంగారం ధర హెచ్చుతగ్గులు 0.45శాతంగా నమోదయ్యాయి. గత నెలలో మార్పు -3.4శాతంగా ఉంది.మరోవైపు వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండి ధర రూ. 100 పెరిగింది. దీంతో కిలో వెండి ధర లక్ష దాటింది.

హైదరాబాద్‌లో బంగారం ధరహైదరాబాద్‌లో నిన్న రూ. 86వేల 439గా ఉన్న 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర..ఆదివారం రూ. 86వేల 649లకు చేరింది. అదే విధంగా చెన్నైలో 86వేల 641గాను, బెంగళూరులో రూ. 86వేల 635, విశాఖపట్నం లో రూ. 86వేల 657, విజయవాడలో 86వేల 655గా గోల్డ్ రేట్ కొనసాగుతోంది.

# వరుణ్ అదరహో..కివిస్ను తిప్పేశాడు

వరుణ్ చక్రవర్తి 5/42

250.. దుబాయ్‌లో అంత తేలికైన లక్ష్యమేమీ కాదు. కానీ సీనియర్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ ముందుండి నడిపించడంతో లక్ష్యం దిశగా అడుగులేసింది కివీస్. కేన్ నిలకడగా ఆడుతున్నాడు, చేతిలో 6 వికెట్లున్నాయి, 108 బంతుల్లో 118 పరుగులతో సమీకరణం అందుబాటులోనే ఉంది. కానీ అప్పటికే పిచ్‌పై పట్టు సంపాదించిన భారత స్పిన్నర్లు.. ఇంకా ఒత్తిడి పెంచి, చకచకా వికెట్లు తీయడంతో కివీస్‌కు అవకాశమే లేకపోయింది. ముఖ్యంగా ఛాంపియన్స్ ట్రోఫీలో తొలి మ్యాచ్ ఆడే అవకాశం దక్కించుకున్న వరుణ్ చక్రవర్తి 5 వికెట్లతో అదరగొట్టడంతో భారత్ అజేయంగా, అగ్రస్థానంతో గ్రూప్ దశను ముగించింది. రోహిత్‌సేన మంగళవారం ఆస్ట్రేలియాతో సెమీస్‌లో తలపడుతుంది.

ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్‌కు ఎదురే లేదు. ఆడిన మూడు మ్యాచ్‌లూ నెగ్గిన రోహిత్‌సేన ఆధిపత్యాన్ని చాటింది. ఆదివారం గ్రూప్-ఎ మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో బలమైన న్యూజిలాండ్‌ను ఓడించింది. మొదట భారత్ 9 వికెట్లకు 249 పరుగులు చేసింది. శ్రేయస్ అయ్యర్ (79బీ 98 బంతుల్లో 4ఐ4, 2ఐ6) సత్తా చాటాడు. హార్దిక్ పాండ్య (45), అక్షర్ పటేల్ (42) కూడా ఉపయుక్తమైన ఇన్నింగ్స్‌లు ఆడారు. మ్యాట్ హెన్రీ (5/42) భారత్‌ను కట్టడి చేశాడు. ఛేదనలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' వరుణ్ చక్రవర్తి (5/42) విజృంభించడంతో కివీస్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌటైంది. విలియమ్సన్ (81బీ 120 బంతుల్లో 7ఐ4) ఒక్కడే పోరాడాడు.

హెన్రీ 5/42

కేన్ పోరాడినా..: నెమ్మదైన పిచ్‌పై ఛేదనలో న్యూజిలాండ్ కూడా ఆరంభంలో తడబడింది. 17 పరుగులకే ఓపెనర్ రచిన్ రవీంద్ర (6) వికెట్ కోల్పోయింది. హార్దిక్ పాండ్య బౌలింగ్‌లో అక్షర్ పట్టిన ఓ మెరుపు క్యాచ్‌కు రచిన్ వెనుదిరిగాడు. మరో ఓపెనర్ విల్ యంగ్ (22) కూడా ఎక్కువసేపు నిలవలేకపోయాడు. ఈ స్థితిలో విలియమ్సన్.. ఇన్నింగ్స్‌ను నిలబెట్టాడు. అతడికి మిచెల్ (17) నుంచి సహకారం దక్కింది. ఈ జోడీ బలపడుతున్న స్థితిలో కుల్‌దీప్ మిచెల్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. మరోవైపు విలియమ్సన్ తగ్గలేదు. లక్ష్యాన్ని కరిగిస్తూ పోయాడు. ఈ క్రమంలో జడేజా బౌలింగ్‌లో ఆడిన ఇన్‌సైడ్ ఔట్ షాట్ హైలైట్. అయితే 151/4తో లక్ష్యం దిశగా దూసుకెళ్తున్న కివీస్.. వరుణ్ విజృంభించడంతో 169/7తో తడబడింది. ఫిలిప్స్ (12), మైకేల్ బ్రాస్‌వెల్ (2)లను వరుణ్ పెవిలియన్ చేర్చగా.. క్రీజులో పాతుకుపోయిన విలియమ్సన్‌ను అక్షర్ ఔట్ చేసి కివీస్‌ను గట్టి దెబ్బ కొట్టాడు. ఈ స్థితిలో శాంట్నర్ (28) ఎదురుదాడికి దిగినా... వరుణ్ మరోసారి మాయ చేసి, కివీస్‌కు అవకాశం లేకుండా చేశాడు. ఆ జట్టు 54 పరుగులకే చివరి 6 వికెట్లు కోల్పోయింది.

ఆరంభం పేలవం: ఆరంభంలో తడబాటు.. మధ్యలో స్థిరత్వం... చివర్లో మళ్లీ తడబాటు.. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ ఇన్నింగ్స్ సాగిన తీరిది. పరుగులు అంత తేలిగ్గా రాని పిచ్‌పై టీమ్‌ఇండియా ఆరు ఓవర్లలోపే ఓపెనర్లను కోల్పోయింది. హెన్రీ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ (2) వికెట్ల ముందు దొరికిపోగా.. కెప్టెన్ రోహిత్ (15బీ 17 బంతుల్లో 1ఐ4, 1ఐ6) జేమీసన్‌కు వికెట్ ఇచ్చుకున్నాడు. జేమీసన్ బౌలింగ్‌లో రోహిత్ పుల్ చేయడానికి ప్రయత్నించి యంగ్‌కు తేలికైన క్యాచ్ ఇచ్చాడు.. కాసేపటికే టీమ్‌ఇండియాకు ఇంకా పెద్ద షాక్ తగిలింది. పాకిస్థాన్‌తో గత మ్యాచ్‌లో అజేయ శతకంతో జట్టును గెలిపించిన స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి (11) హెన్రీ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. కొంచెం షార్ట్, వైడ్‌గా పడిన బంతిని బ్యాక్‌వర్డ్ పాయింట్ దిశగా కోహ్లి బలంగా కట్‌షాట్ కొట్టగా.. ఫిలిప్స్ ఫుల్‌లెంగ్త్ డైవ్ చేస్తూ కళ్లుచెదిరే క్యాచ్ పట్టేశాడు. విస్మయానికి గురవుతూ విరాట్ పెవిలియన్ చేరాడు. దీంతో 6.4 ఓవర్లకు 30/3తో భారత్ ఇబ్బందుల్లో పడింది.

శ్రేయస్ 79

నిలిచిన శ్రేయస్: ఈ స్థితిలో శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. పాక్‌తో గత మ్యాచ్‌లో విలువైన ఇన్నింగ్స్ ఆడిన ఈ స్టార్ బ్యాటర్.. మరోసారి కీలక సమయంలో జట్టును ఆదుకున్నాడు. అక్షర్ పటేల్ ఒకవైపు అండగా నిలవగా ఇన్నింగ్స్‌ను కుదుటపరిచాడు. కానీ 15 ఓవర్లకు భారత్ చేసింది 46 పరుగులే. ఈ స్థితిలో ఒరూర్క్ బౌలింగ్‌లో మూడు ఫోర్లు బాదిన శ్రేయస్ స్కోరు బోర్డులో కదలిక తెచ్చాడు.




అక్షర్ కూడా వీలుచిక్కినప్పుడల్లా బ్యాట్ ఝుళిపించడంతో 25 ఓవర్లకు 104/3తో భారత్ కాస్త కోలుకుంది. ఈ క్రమంలోనే శ్రేయస్ 75 బంతుల్లో అర్ధసెంచరీ అందుకున్నాడు. మరోవైపు అక్షర్ ఓ షాట్‌కు ప్రయత్నించి విలియమ్సన్ పట్టిన డైవింగ్ క్యాచ్‌కు వెనుదిరిగాడు. దీంతో శ్రేయస్-అక్షర్ మధ్య 98 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. వికెట్ పడినా రాహుల్ (23)తో కలిసి శ్రేయస్ స్కోరు పెంచాడు. అయితే మూడు ఓవర్ల వ్యవధిలో శ్రేయస్, రాహుల్ వెనుదిరగడంతో భారత్ 182/6తో నిలిచింది. ఈ స్థితిలో జడేజా (16)తో కలిసి హార్దిక్ స్కోరు 200 దాటించాడు. కానీ డెత్ ఓవర్లలో కివీస్ కట్టుదిట్టమైన బౌలింగ్.. మెరుపు ఫీల్డింగ్‌తో భారత బ్యాటర్లకు కళ్లెం వేసింది. పాండ్య ఎక్కువసేపే క్రీజులో ఉన్నా తన శైలిలో దూకుడుగా ఆడలేకపోయాడు. దీంతో టీమ్‌ఇండియా 250 లోపు స్కోరుకే పరిమితమైంది. చివరి 10 ఓవర్లలో భారత్ 64 పరుగులే సాధించగలిగింది. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి షమిని ఔట్ చేసిన హెన్రీ.. అయిదు వికెట్ల ఘనతను అందుకున్నాడు.

అద్భుతం ఆ ఫీల్డింగ్

కోహ్లి క్యాచ్ అందుకుంటున్న ఫిలిప్స్

భారత్‌తో మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఫీల్డింగ్‌లో అదరగొట్టింది. ముఖ్యంగా ఫిలిప్స్, విలియమ్సన్ మైదానంలో పాదరసంలా కదిలారు. విరాట్ కోహ్లి కొట్టిన బంతిని ఆఫ్‌సైడ్‌లో పూర్తి స్థాయి డైవ్‌తో ఫిలిప్స్ అందుకున్న తీరు మ్యాచ్‌కే హైలైట్. ఇక 34 ఏళ్ల విలియమ్సన్ కూడా మెరుపు డైవ్‌లతో క్యాచ్‌లు ఒడిసిపట్టాడు. రవీంద్ర జడేజా ఇచ్చిన క్యాచ్‌ను అతడు ఒంటిచేత్తో పట్టిన విధానం అద్భుతం. మెరుపులా కదులుతూ ఫిలిప్స్, విలియమ్సన్ ఎన్నో పరుగులు కూడా ఆపారు. మిగతా కివీస్ ఫీల్డర్లూ ఆకట్టుకున్నారు. ఒకే మ్యాచ్‌లో ఇన్ని మెరుపు క్యాచ్‌లు, ఫీల్డింగ్ చూడలేదని మాజీ ఆటగాడు సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించడం విశేషం.

"వరుణ్ భిన్నమైన బౌలర్. అందుకే చివరి లీగ్ మ్యాచ్‌లో అతడిని పరీక్షించాలనుకున్నాం. మా ప్రణాళిక ఫలించింది. పిచ్ అనుకూలిస్తే అతడి బౌలింగ్‌ను బ్యాటర్లు అర్థం చేసుకోలేరు. ఇప్పుడు సెమీఫైనల్లో జట్టు కూర్పు తలనొప్పిగా మారింది. ఐసీసీ టోర్నీల్లో ఆస్ట్రేలియాకు మంచి రికార్డు ఉంది. అయితే ఆ రోజు మేం ఎలా ఆడతామనేది ముఖ్యం. ఆసీస్‌తో సెమీస్ కచ్చితంగా హోరాహోరీగా సాగడం ఖాయం"రోహిత్ భారత్ ఇన్నింగ్స్: రోహిత్ (సి) యంగ్ (బి) జేమిసన్ 15బీ శుభ్‌మన్ ఎల్బీ (బి) హెన్రీ 2బీ కోహ్లి (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 11బీ శ్రేయస్ (సి) యంగ్ (బి) ఒరూర్క్ 79బీ అక్షర్ (సి) విలియమ్సన్ (బి) రచిన్ 42బీ రాహుల్ (సి) లేథమ్ (బి) శాంట్నర్ 23బీ హార్దిక్ (సి) రచిన్ (బి) హెన్రీ 45బీ జడేజా (సి) విలియమ్సన్ (బి) హెన్రీ 16బీ షమి (సి) ఫిలిప్స్ (బి) హెన్రీ 5బీ కుల్‌దీప్ నాటౌట్ 1బీ ఎక్స్‌ట్రాలు 10 మొత్తం: (50 ఓవర్లలో 9 వికెట్లకు) 249బీ వికెట్ల పతనం: 1-15, 2-22, 3-30, 4-128, 5-172, 6-182, 7-223, 8-246, 9-249బీ బౌలింగ్: మ్యాట్ హెన్రీ 8-0-42-5బీ కైల్ జేమిసన్ 8-0-31-1బీ విల్ ఒరూర్క్ 9-0-47-1బీ శాంట్నర్ 10-1-41-1బీ మైకేల్ బ్రాస్‌వెల్ 9-0-56-0బీ రచిన్ రవీంద్ర 6-0-31-1

న్యూజిలాండ్ ఇన్నింగ్స్: యంగ్ (బి) వరుణ్ 22బీ రచిన్ (సి) అక్షర్ (బి) హార్దిక్ 6బీ విలియమ్సన్ (స్టంప్డ్) రాహుల్ (బి) అక్షర్ 81బీ మిచెల్ ఎల్బీ (బి) కుల్‌దీప్ 17బీ లేథమ్ ఎల్బీ (బి) జడేజా 14బీ ఫిలిప్స్ ఎల్బీ (బి) వరుణ్ 12బీ బ్రాస్‌వెల్ ఎల్బీ వరుణ్ 2బీ శాంట్నర్ (బి) వరుణ్ 28బీ హెన్రీ (సి) కోహ్లి (బి) వరుణ్ 2బీ జేమిసన్ .

# అట్టాహాసంగా క్రికెట్ పోటీలు ప్రారంభం

## శ్రీ రామలింగేశ్వర దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

వేములపల్లి,మార్చి 02, మన సాక్షి:

మండల కేంద్రంలోని ఆమనగల్లు గ్రామంలో పురాతన కాలం నుండి ప్రసిద్ధిగాంచిన శ్రీ రామలింగేశ్వర దేవస్థానం క్రికెట్ పోటీలను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అట్టహాసంగా ప్రారంభించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. స్నేహపూర్వక క్రీడలు నిర్వహించుకోవాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు. గత ఏడాది జాతర కంటే ఏడాది జాతర అంబరాన్న%శీ%టే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. జాతరను పార్టీలకు అతీతంగా విజయవంతం చేయాలని కోరారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం సకల వసతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే ఆమనగల్ శ్రీ రామలింగేశ్వర దేవాలయా జాతరకు పేరు వచ్చే విధంగా కృషిచేస్తానన్నారు. ఆమనగల్ శ్రీరామలింగేశ్వర దేవాలయం జిల్లాలోని పేరుగాంచిన దేవాలయంగా నిలిచింది. గ్రామ ప్రజలు, పార్టీలకు అతీతంగా జాతరకు విజయవంతం చేసేందుకు కృషి చేసేందుకు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఆమనగల్ లిఫ్ట్ ఎల్ 21 చైర్మన్ మిర్యాల బిక్షమయ్య క్రికెట్ పరిచయ వేదికగా నిలిచారు. అంతకుముందు కొండ వెంకన్న జ్ఞాపకార్థం కుమారుడు



కొండ సాయి ఆమనగల్లు ఫ్రెండ్ షిప్ యూత్ క్రికెట్ జట్టుకు జెర్సీలను అందించారు. దీంతో దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమములో ఐఎన్ టియుసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, ఆమనగల్లు మాజీ సర్పంచ్ సలహాదారుడు వల్లంపట్ల ప్రవీణ్, ఆమనగల్లు మాజీ ఉపసర్పంచ్ కోల సైదులు, మాజీ దేవాలయ చైర్మన్ బచ్చు వెంకన్న, దేవాలయ ధర్మకర్తలు వాకిటి బిక్షం,కలమ్మ, పెరుమాండ్ల జోజి,యుగంధర్, కాంగ్రెస్ నాయకులు సబ్బు లింగారెడ్డి, వల్లంపట్ల అబ్రహం, మేక మాణిక్యం, వల్లంపట్ల కోటయ్య, మెరుగు జానీ, పెరుమాండ్ల రమేష్, రావుల విజయ్,బంటు సైదులు, నార్ల అజయ్, పెరపాక సతీష్, కొల్లి దిలీప్,ముండ్ల గంగయ్య, వల్లంపట్ల చిన్న ప్రవీణ్ ,నర్సింగోజు ఆచారి, ఎలగపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర ఆలయంలో గరుడ వాహన సేవ

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చ్ 2 మనసాక్షి



చిన్న తిరుపతి జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోనిజూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవ రోజైన ఆదివారం శ్రీ వేంకటేశ్వర స్వామివారు విశ్వ సుందరి మోహిని రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టం గరుడ సేవ. జూబ్లీహిల్స్ కొండపై శ్రీవేంకటేశ్వర స్వామి గరుడ వాహన సేవ ను రాత్రి ఏడు గంటలకు ప్రారంభమైంది. భక్తులకు కన్నులకు ఆనందం కలిగిస్తూ, ఎటువైపు చూసిన గోవిందా గోవిందా అనే నామస్మరణం వినిపిస్తోంది. కొంగు బంగారంగా గురుడవాహనంపై శ్రీవారు కనిపిస్తున్నారు. గరుడ సేవను వీక్షించడానికి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం మొత్తం కిక్కిరిసిపోయాయి. గరుడ సేవకు అత్యధికంగా భక్తులు ఆలయానికి తరలివచ్చిన నేపథ్యంలో టీటీడీ అధికారులు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేశారు.

# ఏస్ఎస్ఎస్ యువసేన ఆధ్వర్యంలో రక్తదానం




నాచారం,మార్చ్02,మన సాక్షి:

ఒకరి రక్తం దానంతో కొందరి ప్రాణాలను కాపాడుకోవచ్చునని రక్తదానానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్ఎస్ఏస్ యువసేన వ్యవస్థాపకుడు మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలను ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో వారం రోజులపాటు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఎస్ ఎస్ ఎస్ యువసేన ఆధ్వర్యంలో చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో పలువురు యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలు గా పట్నం సునీత మహేందర్ రెడ్డి, బసవరాజు శ్రీనివాసులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీపాదరావు రాష్ట్రానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పెద్ద ఎత్తున విచ్చేసి పాల్గొన్న యువకులను, సహకరించిన కార్యకర్తలను నాయకులను రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలిచినా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎలైట్ నాచారం అధ్యక్షుడు మామిడాల రాజారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సునీల్ రెడ్డి, ఎస్ఎస్ఎస్ యువసేన సభ్యులు కిషోర్ రెడ్డి, కరుణాకర్ ,సాయిచంద్, ఆరెళ్ల శ్రీధర్, అక్షంత్ పడాల, రాజేష్, సాయి కుమార్, రాజశేఖర్, ఉదయ్, కృష్ణ, ఆనంద్, సెబాస్టియన్, కమల్, జెస్సీ, ఆంద్రూ,సన్ని, యశ్వంత్, మహేష్, సృజల్ తధితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్



నిజామాబాద్ జిల్లా : భీంగల్ మార్చ్ 02: మన సాక్షి

భీంగల్ పట్టణ కేంద్రంలోని ఉన్న శ్రీ శివ సాయి హాస్పిటల్ ప్రారంభించి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకొని విజయవంతంగా 5వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా బడా భీంగల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ని గ్రామ వీడిసి అధ్యక్షుడు సాయిబాబా, ఆస్పత్రి మేనేజ్మెంట్ డైరెక్టర్ సాయికుమార్ యాదవ్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. మెగా ఉచిత క్యాంపులో ప్రజలు వచ్చి వైద్యం చేయించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బడా భీంగల్ వీడీసీ అధ్యక్షులు సాయిబాబా, ఉపాధ్యక్షుడు దండు మహేష్, వీడీసీ సభ్యులు, గ్రామ నాయకులు బుర్ర శ్రీనివాస్, పల్లె మహిపాల్ , వెల్తుర్తి కిషన్, నెల్ల శ్రీనివాస్, మూత లింబాద్రి, దాకటి స్వామి,నెల్ల భోజన్న,శివ సాయి ఆస్పత్రి సిబ్బంది. అవంతిక, రమ్య,నందిని, లావణ్య, షాబుద్దీన్, ఆలం,కృష్ణ, ముకేశ్, ప్రకాష్, సాయి, రాజు తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ వినియోగదారుల సదస్సును వినియోగించుకోండి

## విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్.వి వేణుగోపాల చారి

వెంకటాపురం మార్చి 2 మన సాక్షి

ములుగు జిల్లా వెంకటాపురం, వాజేడు మండలాల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం, ఫిర్యాదుల స్వీకరణ కొరకై వెంకటాపురం విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్ట్ ఏర్పాటు చేయనున్నట్లు విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్మన్ ఎన్. వి. వేణుగోపాల చారి తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, నూతన సర్వీసులు మంజూరు, కేటగిరీల మార్పు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారులు ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదులు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్వీకరించబడతాయని తెలిపారు. కావున వాజేడు వెంకటాపురం మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని కోరారు.

# వరంగల్ కు విమానాశ్రమం రావడంపై దుబాయ్ లో సంబరాలు



జగిత్యాల, మార్చి02 మన సాక్షి

తెలంగాణ రాష్ట్రానికి రెండవ రాజధాని అయినటువంటి వరంగల్ జిల్లా కేంద్రానికి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో. గల్ఫ్ దేశాలలో ఉన్న. కార్మికులు. బిజెపి ఎన్నారై సెల్ నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుతూ. సంబరాలు చేసుకొని. స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్ఆర్ఐ సెల్ నాయకులు నవనీత్ గాజా, శరత్ గౌడ్,అపర్ణ , అశోక్ పెనుకూల ,అజయ్ , విష్ణు కుంబాల, వినోద్ , మదన్, కోల శ్రీకాంత్ , శేఖర్, నాగరాజ్, కుమార్, మల్లేష్, ప్రభాకర్, రాజు , రమేష్ , రాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన కాంగ్రేస్ నేత నాయిని వెంకట్ గౌడ్



కొల్హారం, మర్చి 02,మన సాక్షి

కొల్హారం మండలం పోతాంశెట్టిపల్లి గ్రామానికి చెందిన మసాని రత్నయ్య మృతి చెందడం తో. ఆ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని వెంకట్ గౌడ్ గజిని, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలుపుతూ అంత్యక్రియల కోసం తనవంతుగా 5000 రూపాయలు అర్థక సహాయం రత్నయ్య కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గడ్డమీది నర్సింలు, కొమ్ముల యాదగౌడ్, చిట్యాల యాదయ్య, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, గౌరీ శంకర్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలి




మిర్యాలగూడ, మార్చి 02, మన సాక్షి:

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8న నల్లగొండ జిల్లాలో ఐద్వా ఆధ్వర్యంలో మండల,పట్టణ కేంద్రాలలో విజయవంతం చేయాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు పోలేబోయిన వరలక్ష్మి పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణ కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడంలో విఫలం చెందుతుందని అన్నారు. ఆర్టీసీ బస్సు మినహాయించి ఏ ఒక్కటి అమలు కావడం లేదని అన్నారు.ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నా మాట ఏమైందని ప్రశ్నించారు.కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం అన్నారని అవి నీటి మూటలేనా అని అన్నారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు దౌర్జన్యాలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమస్యల పరిష్కారం కొరకు మార్చి నెల సర్వేలు రిలే నిరాహార దిక్షలు ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. పెద్ద ఎత్తున మహిళాలను కదిలిస్తామని తెలిపారు. విద్యా వైద్యం అందించుటలో ప్రభుత్వాలు వెనకబడుతున్నాయని, ప్రభుత్వం దావఖనలులో సరియైన వైద్యం అందడం లేదని తెలియజేశారు. పెరుగుతున్న ధరలు మరొక పక్క నిరుద్యోగం, పనులు లేకపోవడంతో ప్రజలు దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని అన్నారు. పట్టణ కేంద్రాలలో ఉపాధి పనులు కల్పించుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ అభయ హస్తం భూమిలేని ప్రతి ఒక్క కుటుంబానికి ఇవ్వాలని కోరారు. పోరాటాలకు పెద్ద ఎత్తున మహిళలు కదిలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా నాయకులు అరుణ బీబామ్మ, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అతిథి మహిళా అధ్యాపకురాలి కోసం దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల ,మార్చి02,(మన సాక్షి)

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ(అగ్రికల్చర్ ) సంబంధిత కళాశాల కోరుట్ల, అల్లమ్మయ్య గుట్ట నందు,ప్లాంట్ పాతోలజీ, అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్, అనిమల్ హస్బెంద్రి సబ్జెక్టులు బోధించుటకు అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డా. జి. సుబ్బిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు సంబంధిత సబ్జెక్టులో మాస్టర్ డిగ్రీ మరియు అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. అర్హులైనవారిని డెమో ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందని, అర్హత, ఆసక్తి గల మహిళా అభ్యర్థులు మార్చి 4వ తేదీన ఉదయం 10 గంటలకు నేరుగా కళాశాలకు వచ్చి డెమోకు హాజరు కావలసిందిగా పత్రికా ప్రకటనలో తెలిపారు.వివరాలకు సెల్ నెంబర్: 9959247652 ను సంప్రదించగలరు.

# త్రిశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో సామూహిక ఉపనయనాలు

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చ్ 2 మనసాక్షి



ఆనందబాగ్ లో సామూహిక ఉపనయనాలలో పాల్గొన్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్. ఆనందబాగ్ లోని లలిత పరమేశ్వరి దేవాలయం లో త్రిశక్తి సేవ సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన సామూహిక ఉపనయన మహోత్సవాలకు మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు హిందూ ధర్మాలను, సంస్కృతీ, సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. నిత్య సంధ్యా వందనం, గాయత్రీ మాత జపం చెయ్యడం ద్వారా మనిషి ఉన్నత స్థితులకు చేరుకో వచ్చు అన్నారు. ఈ కార్యక్రమం చెప్పట్టిన త్రిశక్తి సేవా సంఘ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమం లో త్రిశక్తి సేవా సంఘ సభ్యులు సూర్యకుమారి, సునీతా, శైలజ, రవికుమార్, రామ సాయిబాబు, హర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డ్స్ పోస్టర్ ఆవిష్కరణ



మందమర్రి రూరల్ 2 మార్చి మనసాక్షి

క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 4న నిర్వహించనున్న క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు 2025 పోస్టర్ ను మందమర్రిపట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రంగాలలో సేవలందిస్తూ రాణిస్తున్న వారిని గుర్తించి అవార్డులను ఇవ్వడం అభినందనీయమని ఆయన అన్నారు. అకాడమీ వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు మాట్లాడుతూ క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ వార్షికోత్సవం పురస్కరించుకొని ఆయా రంగాల్లో రాణిస్తున్న ప్రతిభ మూర్తులకు ఈ అవార్డులని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రజా కవులు దరువు ఎల్లన్న, తీన్మార్ రవి, మాట్ల తిరుపతి, పల్లె నరసింహ, బోగే అశోక్, యూట్యూబ్ స్టార్స్ సౌజన్య, అమూల్య, స్నేహ, రౌడీ హరీష్, పూజ, తదితరులు రానున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల సంజీవ్, ఉపాధ్యక్షులు సకినాల శంకర్, క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ అధ్యక్షులు పులిపాక శ్రీనివాస్, ప్రోగ్రాం ఆర్గనైజర్స్ అంతర్పుల మధు, కలువల శ్రీనివాస్, ఉప్పులేటి రాజమౌళి, ఎనగందుల. రజినీకాంత్, సీనియర్ డాన్స్ మాస్టర్స్ రాకం సంతోష్, కొండపర్తి సది, సునార్కర్ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# కోరేగడ్డ భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఏది

## కట్టని యెడల కోరేగడ్డభూములకు హక్కుపత్రాలు ఇవ్వాలి.

## బీఎస్పీ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ డిమాండ్.

**చర్ల, మార్చి 02 ( మన సాక్షి ) :**



చర్ల,మండల కేంద్రంలోని బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకుల సమావేశం మండల అధ్యక్షులు కొండా కౌశిక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం కారణంగా సాగు చేసుకునే వందలాది ఎకరాల భూములు సీతమ్మ సాగర్ ప్రాజెక్టులో మునిగిపోతుంన్నాయని గతంలోనే రైతులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు, రాస్తారోకోలు, స్థానిక అధికారులకు వినతి పత్రాలు, ఇచ్చి ఉన్నారని అన్నారు. ఒకప్పుడు కూలీలుగా దొరల దగ్గర కొనసాగిన వీరు నేడు రైతులుగా మారారంటే దానికి ప్రధాన కారణం కోరగడ్డ భూములేనని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన నష్టాన్ని ప్రస్తుతం కొనసుగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చెయ్యోదని అన్నారు. ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం,గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సీతమ్మసాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కొనసాగిస్తారా,లేక నిలుపుదల చేస్తారా, అనే అంశం పై ఈ ప్రాంత ప్రజలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.కరకట్ట పనులు కొనసాగని యెడల దశాబ్దాలుగా సాగులో ఉన్న కోరేగడ్డ భూములకు ఈ ప్రభుత్వం హక్కు పాత్రలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి విషయం పై రైతులకు స్పష్టత లేక పలు అనుమానాలతో భయభ్రాంతులకు గురవుతున్నారని తెలిపారు. గత ప్రభుత్వ మాదిరి కరకట్ట పనులు కొనసాగిస్తే ప్రతి రైతుకు తన కోల్పోతున్న భూమి నష్టపరిహారాన్ని చెల్లించాలని తద్వారా జీవన ఉపాధిని రైతులకు,కూలీలకు, కల్పించాలని ఆయన ప్రభుత్వాని కోరారు.కోరేగడ్డ భూమిపై ఆధార పడి జీవిస్తున్న ప్రజలకు అన్యాయం జరిగితే బీఎస్పీ పార్టీ చూస్తూ ఊరుకోబోధని బాదిత ప్రజానీకాన్ని మొత్తాన్ని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలకు పునుకుంటామని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, మరియూ చర్ల మండల పార్టీ ఇంచార్జ్ సామల ప్రవీణ్, మండల పార్టీ ఉపాధ్యక్షులు చెన్నం మోహన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు,పున్నారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నారాయణపేట టౌన్, మార్చి 02 మనసాక్షి :-**

నారాయణపేట జిల్లాలో ప్రసిద్ధిగాంచిన పిఎస్ సునంద మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ ఎం. ప్రసాద్ శెట్టి ఆధ్వర్యంలో మద్దూరు లో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరం లో దాదాపుగా 400 మంది మద్దూరు మరియు పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఈ యొక్క ఉచిత వైద్య శిబిరంలో ఐదు వేల రూపాయల విలువ గల బిఎండి మరియు బిఎమ్ఐ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. మారుమూల ప్రాంతాలు అయినటువంటి దామరగిద్ద మరియు మద్దూర్ ప్రజల ఆరోగ్యం పట్ల తాను ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని డాక్టర్ ప్రసాద్ శెట్టి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దీపిక శెట్టి, మద్దూరు మాజీ సర్పంచ్ అరుణ, మాజీ ఎంపీటీసీ సిపిరి వెంకటయ్య, రాష్ట్ర నాయకులు సలీం, వైశ్య సంఘం అధ్యక్షులు విజయకుమార్, ముస్తాపేట్ రమేష్ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పేట పట్టణ బి జె వై ఎం అధ్యక్షుడుగా మణిశంకర్.

**నారాయణపేట టౌన్, మార్చి 02 మనసాక్షి :**



నారాయణపేట పట్టణ బి జె వై ఎం అధ్యక్షుడుగా జాజాపూర్ మణిశంకర్ (చంటి) ఎన్నికయ్యారు. ఆదివారం బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్, నగర బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగానూతనంగా ఎన్నుకోబడ్డ యువ మోర్చా అధ్యక్షుడు మనిశంకర్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు యువతను ఏకం చేస్తానని పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా యువమోర్చాను ముందుకు తీసుకెళ్తానని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు.తనపై నమ్మకం ఉంచి బి జె వై ఎం అధ్యక్షుడుగా ఎన్నుకున్న పార్టీ కార్యకర్తలకు సహకరించిన పార్టీ సీనియర్ నేత లకు జిల్లా బిజెపి అధ్యక్షుడు సత్య యాదవ్,నగర అధ్యక్షుడు వినోద్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇసుక పొందే అవకాశం కల్పించాలి..



**నిజామాబాద్ జిల్లా : భీంగల్ మార్చ్ 02: మన సాక్షి**

భీంగల్ భవన నిర్మాణ కార్మిక సంఘ సభ్యులు సర్వ సమాజ్ అధ్యక్షుడు నీలం రవికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలో ఇళ్లు నిర్మించుకునే వారికి ఇసుక పొందే అవకాశం కల్పించాలని కోరారు. ఇసుక కొరత కారణంగా పనులు ముందుకు సాగడం లేదన్నారు. కూలీలకు వేతనాలు చెల్లించడం కూడా ఇబ్బందిగా మారిందన్నారు. ఇసుక అందేలా అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అధ్యక్షుడు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

## వైకుంఠ దామంలో చేతి బోర్వెల్ బాగు చేయండి సారు.

**మందమర్రి రూరల్ 2 మార్చి మనసాక్షి.**



తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామానికి వైకుంఠధామం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ వైకుంఠధామాలకు స్నానాలకు నీటి సౌకర్యార్థం చేతిపంపులను అలాగే రాత్రివేళల్లో ఎవరైనా వ్యక్తి చనిపోతే కర్మకాండలు చేసే సమయాలలో వైకుంఠధామంలో విద్యుత్ సౌకర్యం ఉండాలనే సదుద్దేశంతో ఆనాడు సోలార్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. అలాగే దహనకాండలకు వచ్చిన స్నానాల కొరకై బోర్వెలను వేయించడం జరిగింది మందమర్రి మండలంలోని సారంగపల్లి గ్రామపంచాయతీ వైకుంఠధామంలో బోర్వెల్ కి చేతిపంపును అమర్చారు కానీ దానికి సంబంధించి ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేయకపోవడంతో అ.బోర్వెల్ మొదట పెద్ద సొరంగం ఏర్పడి బోర్వెల్ నిరుపయోగంగా మారడం జరిగిందని గ్రామస్తులు వాపోయారు పంచాయితీ పాలకులు లేకపోవడంతో అభివృద్ధితోపాటు స్మశాన వాటికలో ఎటువంటి సౌకర్యాలు లేకుండా పోయాయాన్ని గ్రామస్తులు తెలిపారు .సంబంధిత గ్రామ కార్యదర్శులు వాటిని ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై సంబంధిత మండల జిల్లా అధికారులు స్పందించి వీటిపై చర్యలు తీసుకోవాలని అలాగే సౌకర్యాలు కల్పించాలని కోరారు.

## విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి




**మిర్యాలగూడ,మార్చి 02, మన సాక్షి:**

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను మిర్యాలగూడ పట్టణంలో బక్కలవాడ హైస్కూల్ కేంద్రంలో విడుదల చేశారు. అనంతరం బక్కలవాడ హెడ్మాస్టర్ అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్,ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు కార్యదర్శులు జగన్ సైదా నాయక్, స్కూల్స్ డైరెక్టలు జైరాజ్,శ్రీనివాస్ రెడ్డి,యూటీఎఫ్ నాయకులు దాశివ శ్రీను, శ్రీరామ్,జిల్లా కమిటీ సభ్యులు వీరన్న,ప్రసన్న,నాయకులు అఖిల్ అనిల్,బన్నీ,రవి,కిరణ్ కొండక్ నరేష్,శివ ,ప్రసాద్ గణేష్,సాయి , మహేష్ ,మనోజు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకాలు పంచుకున్న పూర్వ విద్యార్థులు

**సూర్యాపేట,మార్చి 02,మన సాక్షి:**



25 సంవత్సరాల తర్వాత సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ ఉన్నత పాఠశాలకు చెందిన 2000-2001 బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా ఒకచోట చేరి జ్ఞాపకాలు పంచుకున్నారు. సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆనాటి జ్ఞాపకాలను పంచుకొని నేడు తమ స్థితిగతులను ఒకరినొకరు అడిగి తెలుసుకుని పొద్దంతా ఆనందంగా గడిపారు. అనంతరం నాడు తమకు విద్యార్థులు నేర్పి నేడు సమాజంలో ఉన్నతంగా తీర్చిదిద్దిన నాటి ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు హనుమంతరావు, శ్రీధర్ రెడ్డి, షాబుద్దీన్, అన్నపూర్ణ, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ,కుశలవ రెడ్డి లతో పాటు పూర్వ విద్యార్థులు లక్ష్మణ్, నరేష్, నిదుర శ్రవణ్, మీలా వంశీ, జీవన్, క్రాంతి తదితరులు ఉన్నారు.

# మిర్చి బోర్డు ఏర్పాటుకై కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి

## తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు



**నెలకొండపల్లి, మార్చి 2 మన సాక్షి:**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మిర్చి బోర్డు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద చేపట్టిన రైతుల మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని ముజ్జుగూడెం,హాఅనాసాగరం తదితర గ్రామాల్లో రైతులు ఏర్పాటు చేసిన మిర్చి కల్లాలను సందర్శించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది మిర్చి సాగు చేసిన రైతులకు చీడపీడల ఉధృతితో తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. ఫలితంగా దిగుబడులు పూర్తిగా తగ్గిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. అరకొరగా పండిన మిర్చి పంటను మార్కెట్లో వ్యాపారులు మద్దతు ధరలు ఇవ్వకుండా అనేక కొర్రీలు పెట్టి రైతులను నిలువునా దోచుకుంటున్నారన్నారు. ఒకవైపు పంట దిగుబడును తగ్గడానికి తోడు పండిన పంటకు సైతం సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మానసిక వేదనకు గురై రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులెవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దని పంటల గిట్టుబాటు ధరల కోసం ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు ఉద్యమ బాట పట్టాలన్నారు. రైతులు పండించిన మిర్చి పంటను ప్రభుత్వ రంగ సంస్థలైన నాఫెడ్, మార్క్ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని తక్షణమే మిర్చి బోర్డు ఏర్పాటు చేసి క్వింటాకు 25 వేల రూపాయల మద్దతు ధర చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమస్యల సాధన కోసం సోమవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తలపెట్టిన కలెక్టరేట్ ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులుహామారుతి కొండలరావు, యడ్ల తిరుపతిరావు, దండా సూర్యనారాయణ, దండ సత్యనారాయణ, దండ సైదారావు, నూకల కృష్ణయ్య, దండ హనుమంతరావు, మిర్చి రైతులు ఏటుకూరి రమేష్, సిరికొండ వీరయ్య, మన్నె శ్రీనివాస్ రావు, దండా శివ తదితరులు పాల్గొన్నారు.

## భూమి,విముక్తి పోరాటాల వారసత్వంతో ముందుకెళ్లాలి

### గాదే శ్రీనివాసరెడ్డి వర్ధంతి సభలో జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ, మార్చి 02, మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసత్వంతో భూమి విముక్తి పోరాటాల వారసత్వాన్ని కొనసాగిస్తూ కమ్యూనిస్టు పార్టీలు ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని అమరవీరుడు గాదే శ్రీనివాస్ రెడ్డి 43 వర్ధంతి సభలో పాల్గొని మాట్లాడారు.మిర్యాలగూడ ప్రాంతంలో పేద ప్రజనికానికి భూమి దక్కాలని ఎర్రజెండా నాయకత్వాన ప్రతి పేదవాడీ కోసం జరిగిన మహోత్తర భూ పోరాటంలో పాల్గొని బడుగు బలహీన వర్గాల కోసం తన ప్రాణాన్ని ధారబోసినటువంటి కామ్రేడ్ గాదే శ్రీనివాస్ రెడ్డి వారసత్వాన్ని కొనసాగించడానికి సిపిఎం పార్టీ కార్యకర్తలంతా అహర్నిశలు కృషి చేయాలని తెలిపారు.పాలకుల విధానాలు చూసి ప్రజలు విసిగిపోయారని రాబోయే కాలమంతా ఎర్రజెండాదేనని పేర్కొన్నారు.పేదల కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా మాత్రమేనన్నారు. దోపిడి ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని కమ్యూనిస్టులను అంత%శీ% చేయడం ఎవరి తరం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేస్తామని తెలిపారు. అమెరికాలో ట్రంప్ గెలిస్తే దేశానికి లాభం జరుగుతుందని మోడీ పరివారం భావించారని కానీ భవిష్యత్తులో ఇది దేశ ఆర్థిక వ్యవస్థ పై భారం పడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యుల రవి నాయక్ మల్లు గౌతమ్ రెడ్డి, మహిళా సంఘం సీనియర్ నాయకురాలు, శీనన్న గారి సహచరి గాదె పద్మమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, మహిళా సంఘం పట్టణ కార్యదర్శి అరుణ, నాయకులు గాయం వీరారెడ్డి బ్రహ్మచారి, వినోద్ నాయక్,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ఆసక్తి పెంచుకోవాలి

**సూర్యాపేట,మార్చి 02,మన సాక్షి:**



విద్యార్థులు చదువులతో పాటు అన్ని రంగాల్లోనూ ఆసక్తి పెంచుకోవాలని సూర్యాపేట మండల విద్యాధికారి శేషగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలలో జరిగిన సైన్స్ ఫెయిర్ (జయ సృష్టి 2025) లో ఆయన పాల్గొని మాట్లాడారు.సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత మేధోశక్తి వెలుగులోకి వస్తుందన్నారు. విద్యార్థుల ఆసక్తిని గమనించి ఆ దిశగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్వీసి-33,37 నమూనాలు, నానోట్యూబ్ నమూనా ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్స్ కంట్రోల్డ్ బైరిమోట్ మరియు ఫుడ్కోర్టు, స్పేసూమ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మెడికల్ క్యాంప్లో తల్లి దండ్రులు తమ పరీక్షలు చేయించుకొని తమ పిల్లల్ని డాక్టర్లుగా చూసి ఎంతో ఆనందించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘీక శాస్త్ర మరియు జీవశాస్త్రాలలోని విషయాల అనువర్తనాలను సులువుగా అర్థం అయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. అతిథులుగా సూర్యాపేట సెక్టోరియల్ అధికారి జనార్ధన్ . సమాజంలోని సమస్యలను కనుగొని వాటిని పరిష్కార మార్గాలు చూపడానికి సైన్స్ ప్రదర్శనలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయవేణుగోపాల్ , డైరెక్టర్లు జెల్లా. పద్మ, బింగి. జ్యోతి , విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ,మార్చి 02 ,మన సాక్షి:

వేసవిలో తాగునీటికి ఎలాంటి కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆమె చందూరు మునిసిపల్ కార్యాలయంలో చందూరు మున్సిపాలిటీ ,చందూరు గ్రామీణ ప్రాంతంలో తాగునీటి సరఫరాపై సమీక్ష నిర్వహించారు. చందూరు మున్సిపాలిటీతో పాటు, గ్రామపంచాయతీలలో జనాభా ఆధారంగా తాగునీటిని ఇవ్వాలని , ఎక్కడైనా మిషన్ భగీరథ తాగునీటి వనరులు, బోర్లు చెడిపోయిన, మైనర్ రిపేర్లు ఉన్నట్లయితే గుర్తించి వాటి మరమ్మతులకు కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని, అలాగే పైపు లైన్ లీకేజీలను అరికట్టి తాగునీర్వాల్సిందిగా ఆదేశించారు. మిషన్ భగీరథ త్రాగునీటిని కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించుకోవాలని, పశువులు, ఇండ్లు, కార్లు వంటి వాటిని శుభ్రం చేసుకునేందుకు, ఇతర అవసరాలకు మిషన్ భగీరథ తాగునీటిని వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. తాగునీటి విషయంలో అధికారులు, సిబ్బంది అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బందులకు గురి కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు.అనంతరం మున్సిపల్ పరిధిలో 9వ వార్డులో ఉన్న జిఎస్ఎల్ ఆర్ ను పరిశీలించారు. అలాగే ఏడవ వార్డులో నిర్మాణంలో ఉన్న ఓహెచ్ఎస్ఆర్ ను తనిఖీ చేశారు . అధనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, చందూరు ఆర్డీవో శ్రీదేవి, మున్సిపల్ కమిషనర్ మునావర్ అలీ, పబ్లిక్ హెల్త్ డి ఈ మనోహర ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పూజిత, పంచాయతీరాజ్ ఈ ఈ , ఎంపీడీవో రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# కంపెనీ చేత మోసపోయిన రైతులకు న్యాయం ప్రభుత్వమే చేపట్టాలి

## బీఎస్పీ మండల అధ్యక్షులు సొల్లేటి గణేష్ చారి



వెంకటాపురం మార్చి 2 మన సాక్షి

బర్లగూడెం పంచాయతీ పరిధిలో హైటెక్ సిన్జెండా బహుళ జాతి కంపెనీ మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులను ఆదివారం బహుజన సమాజ్ పార్టీ వెంకటాపురం మండలం మండల అధ్యక్షుడు సొల్లేటి గణేష్ చారి ఆధ్వర్యంలో బాధ్యత రైతులను కలిసి పరిశీలించడం జరిగింది. రైతులు వారి బాధలను బీఎస్పీ మండల కమిటీకి నాయకులకు తెలియజేశారు.15 రోజుల నుండి రైతులు నష్టపోయామని తమ గోడు ను కలెక్టర్ కు వివరించిన ఫలితం లేకపోయిందని కనీసం ఏ అధికారి వచ్చి పంటలను చూసి వెళ్లలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరంకు టన్ను దిగుబడి కూడా రాలేదని రైతు పండించిన పంట కూలీలకు మాత్రమే సరిపోతుందని వాపోయారు. ఈ సందర్భంగా గణేష్ చారి మాట్లాడుతూ..రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ఎక్కడ ఉందని ఎద్దేవా చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉన్నారా లేరా అని మండిపడ్డారు. ములుగు జిల్లాలో ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రిగారు రైతుల గోడు తెలవట్లేదని రైతుల పక్షాన ప్రతిపక్షం కూడా మాట్లాడట్లేదని వాపోయారు. అధికార ప్రతిపక్షం పూర్తిగా హైటెక్ సీన్జెండా కంపెనీలకు మద్దతిస్తున్నారని రైతులకు మాత్రం బిఎస్పి పార్టీ అండగా ఉంటుందని అవసరమైతే కలెక్టరేట్ ముట్టడి చేస్తామని ఇకనైనా అధికారులు కళ్ళు తెరిచి ఎకరానికి రెండు లక్షల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగం ప్రకారం ప్రతి మనిషికి రక్షణ పొందే హక్కు ప్రాథమిక హక్కుల్లో ఒక భాగం అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మోసం చేసిన సింజంట హైటెక్ మొక్కజొన్న కంపెనీ నుండి రక్షణ కల్పించే బాధ్యత రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వాలదేనని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రతి సంవత్సరం నష్టపోయిన మొక్కజొన్న రైతుల దగ్గర ప్రామేసర్ నోటీమీద సంతకం చేయించుకుంటున్నారని, ఈ కంపెనీలను తన్ని తరిమేసే రోజు దగ్గరపడిందని హెచ్చరించారు. వందమందికి పైగా రైతులు ఒక పంచాయతీలో నష్టపోయారని మండలంలో చూస్తే ఇంకా ఎంతమంది నష్టపోయి ఉంటారోనని ఆవేదన వ్యక్తం చేశారు. వందల కోట్లు కొల్లగొడుతున్న కంపెనీలకి మద్దతిస్తున్న అధికార ప్రతిపక్షానికి రాబోయే ఎలక్షన్లో ప్రజలు బుద్ధి చెప్తారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లె సతీష్ బీఎస్పీ మండల నాయకులు వేల్పుల బాబురావు రైతులు పాల్గొన్నారు

# చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్



ఖమ్మం బ్యూరో మార్చి 2మన సాక్షి:

ఖమ్మం నగరంలో ప్రకాష్ నగర్ ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ ఎదుట చలివేంద్రాన్ని ప్రముఖ వైద్యులు శీలం పాపారావుతో కలిసి 29వ డివిజన్ కార్పొరేటర్ కొప్పెర ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ సైదేశ్వర్ రావు గుర్తుగా కుమారుడు చైతన్య సాయి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో దడల రఘు , చింతల వెంకన్న , అందెల సాయి పత్తికొండ శ్రీను , ఆవుల ఉపేందర్ మంగ చైతన్య సాయి ధనలక్ష్మి రఘుపతీ సైదన్న రావు ఎం.కె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత




సూర్యాపేట,మార్చి 02,మన సాక్షి:

పేటలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి యోగ పోటీలు ప్రతి మనిషి యోగా చేయడంతో ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని యోగ ప్రచార సమితి తెలంగాణ అధ్యక్షులు ఏం. ప్రసాద్, సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ అధ్యక్షులు చాడ పాపిరెడ్డి లు అన్నారు.యోగ ప్రచార సమితి తెలంగాణ సహకారంతో సూర్యాపేట ఉన్నత యోగ శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా యోగ పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రతిరోజు యోగా చేయడంతో జీవితంలో అనేక అనారోగ్య సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మందులతో నయం కానీ ఎన్నో జబ్బులు యోగ చేయడంతో దూరం చేసుకోవచ్చన్నారు. ప్రతి ఒక్కరు జీవితంలో యోగ చేయడం అలవర్చుకోవాలని యోగాతో ఆరోగ్యం ఆనందం కలుగుతుందన్నారు. యోగ పోటీలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా యోగా సాధకులు హాజరై తమ ప్రతిభ కనబరిచారు. అనంతరం యోగ పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో యోగ ప్రచార సమితి తెలంగాణ కోఆర్డినేటర్ రామకృష్ణ, సంత్ నిరంకార్ సంస్థ నిర్వాహకులు సరళ దేవి, నల్లెడ సుదర్శన్ రెడ్డి, వేల్పుల సుధాకర్, భాస్కర చారి, బాణాల శ్రీనివాస్, ముప్పారపు నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.

# హైదరాబాద్ లో జరిగే ప్రపంచ అందాల పోటీలను వ్యతిరేకించండి

## పిఓడబ్ల్యూ రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ




సూర్యాపేట,మార్చి 02,మన సాక్షి:

హైదరాబాదులో మే 8న జరిగే ఈ అందాల పోటీలకు వ్యతిరేకంగా పోరాడి ,అడ్డుకుంటామని పిఓ డబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు అనసూయ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సభను పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనసూయ పాల్గొని మాట్లాడుతూఅందాల పోటీలను నిర్వహిస్తూ మహిళలను విభజిస్తూ తమ వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరింప చేసుకోవడానికి కార్పోరేట్ శక్తులు, ప్రభుత్వాలు కలసి మహిళలని అన్ని రకాలుగా అణచివేతకు గురి చేయడానికి ఈ పోటీలను నిర్వహిస్తున్నారని అన్నారు.దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు దాటిన స్త్రీ, పురుషుల మధ్య సామాజిక, ఆర్థిక, రాజకీయ సమానత్వం లేదని, రోజు రోజుకు మహిళలపై హింస, దాడులు, అణిచివేత పెరుగుతున్నాయని, వీటిని అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వ పాలనలో మూఢత్వ, అంధ విశ్వాసాలు, పితృ స్వామిక భావాజాలం బలపడుతుందని, వీటిని పెంచిపోషిస్తున్నారని అన్నారు. మహిళ హక్కుల పరిరక్షణ కోసం పోరాడుతున్న మహిళా కార్యకర్తలపై రాజ్యం ఉపా చట్టాలను ఆపాదిస్తూ ప్రజాస్వామిక హక్కులను కాల రాస్తున్నారని అన్నారు. మహిళలంతా ఐక్యంగా ఈ ప్రభుత్వాలు అనుసరిస్తున్న మహిళా వ్యతిరేక విధానాలపై పోరాడాలని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8 న గ్రామ గ్రామాన సభలు, సమావేశాలు జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం(పి ఓ డబ్ల్యు) జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నరసమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి రామలింగమ్మ, పులుసు సుజాత, జిల్లా కమిటీ సభ్యులు జయలక్ష్మి, జయసుధ, ఖాతా లింగమ్మ, సంతోష, సామ ఉపేంద్ర, నాగలక్ష్మి,నవ్య ,మహేశ్వరి, శృతి, పావని తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయస్వామి ధ్వజస్తంభ ప్రతిష్ట



దామరచర్ల,మార్చి 02,మన సాక్షి:

దామరచర్ల మండల కేంద్రంలోని గణేష్ పాడు గ్రామంలోసీతారామ ఆంజనేయ స్వామి గుడి ధ్వజస్తంభ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నల్గొండ డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఈ గ్రామం పై ఉండాలని ప్రజలందరూ పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ గ్రామ పెద్దలు కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# పౌరాణిక నాటకాలకు జీవం పోసిన చల్లా గోవర్ధనమ్మ



పెన్ పహాడ్,మార్చి 02,మన సాక్షి:

పౌరాణికం పద్య నాటకాలలో వివిధ పాత్రలు పోషించి వాటికి జీవం పోసిన ఘనత చల్లా గోవర్ధన మ్మ కు ఉందని నాటక సమాజాల సమాఖ్య జిల్లా అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య గౌడ్ అన్నారు. మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన కళాకారుని చ ల్లా గోవర్ధనమ్మ ఫిబ్రవరి 18న అనారోగ్యంతో మరణించడం తో ఆదివారం జరిగిన ఆమె పెద్దకర్మ సంతాప సమావేశంలో పాల్గొని మాట్లాడారు.గోవర్ధనమ్మ కుటుంబ సభ్యులను ఎల్లవేళలా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.అనంతరం గోవర్ధనమ్మ చిత్రపటంపై పూలు చల్లి సంతాపం వ్యక్తం చేశారు.సంతాపం తెలిపిన వారిలో.. నాటక సమాజాల సమాఖ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు.. ధనియాకుల సత్యనారాయణ. దాచేపల్లి లక్ష్మి.. ధనియాకుల వెంకటేశ్వర్లు. గజ్జల ధర్మారెడ్డి. గుత్తికొండ సుదర్శన్ రెడ్డి. చల్లా సత్యనారాయణ రెడ్డి. గుత్తికొండ పద్మ. కుక్కట్ల మంజుల. చల్లా మురళీకృష్ణారెడ్డి మనుషా.. చల్లా హరి కృష్ణారెడ్డి శృతి..తాళ్ల గురుపాదం..బొల్లం లింగయ్య లు పాల్గొన్నారు.

# జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలు. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్

నారాయణపేట టౌన్, మార్చి 02 మనసాక్షి :-



జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల ( ఈనెల 31 వరకు) పాటు జిల్లా వ్యాప్తం గా 30,పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ. యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిదులు, వివిధ సంఘాలు ఎలాంటి ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రజా ధనానికి, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని ఎస్పీ తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ధర్నాలు సభలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు నిర్వహిస్తే సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఎస్పీ హెచ్చరించారు.

# విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం బ్యూరో మార్చి 2 మనసాక్షి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 16 నుండి 18 వరకు సూర్యాపేట జిల్లా కోదాడ లో జరగనున్న రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలకు సంబంధించిన బ్రోచెర్ ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం లోని తన నివాసంలో ఆదివారం విడుదల చేసారు . ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల లో మానసిక ఉల్లాసం కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా శాఖ కోదాడ శాఖ లను అభినందించారు . ఈ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ళ సీతారామయ్య రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య ప్రధాన కార్యదర్శి మేధర మెట్ల సుబ్బయ్య సూర్యాపేట జిల్లా శాఖ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి బి.రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి దుద్దిళ్ళ శ్రీపాదరావు: జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట,మార్చి 02,మ నసాక్షి:

ప్రజా సమస్యల పై దుద్దిల్ల శ్రీపాదరావు నిరంతరం పోరాడినారని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మాజీ శాసనసభ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకల్లో కలెక్టర్ తేజస్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ మాట్లాడుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారం కోస%శీ% నిరంతరం పోరాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో శాసనసభ్యులుగా, శాసనసభ స్పీకర్ గా ఆయన అందించిన సేవలు మరువలేనివని అన్నారు. ముఖ్యంగా 1964 నుంచి 1999 వరకు ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో డియం మార్కెటింగ్ శర్మ, డిపిఓ నారాయణ రెడ్డి , ఇడి యస్సి కార్పోరేషన్ శ్రీనివాస నాయక్, యస్ సి అభివృద్ధి అదికారి లత, టి ఎన్ జి ఓ సేక్రటరి దున్న శ్యామ్, డిటి సాఘగౌడ్ ,ఎఓ సుదర్శన్ రేడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి స్వేరో కుటుంబానికి అండగా ఉంటా

## కడుపు చల్ల కార్యక్రమం రేపటి తరానికి దిక్సూచి

**పెన్ పహాడ్, మార్చి 02,మన సాక్షి:**



నాతో అడుగులు అడుగై పేద విద్యార్థుల ఉన్నతమైన చదువుల కోసం పోరాడుతున్న ప్రతి ఒక్కరు స్వేరో నెట్వర్క్ లో భాగమైన గురుకుల తల్లిదండ్రుల కుటుంబాలకు అండగా ఉంటానని స్వేరో నెట్వర్క్ వ్యవస్థాపకులు సుప్రీం స్వేరో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ (రిటైర్డ్ ఐపీఎస్) అన్నారు. ఆదివారం పెన్ పహాడ్ మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన గురుకుల తల్లిదండ్రుల కమిటీ రాష్ట్ర నాయకురాలు పల్లె పంగు రాణి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా స్వేరో అనుబంధ సంఘమైన గురుకుల తల్లిదండ్రుల సూర్యాపేట జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు బొల్లికొండ వీరస్వామి ఆధ్వర్యంలో ఆదివారం ఆత్మీయ పలకరింపు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాణి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... రాణి గురుకుల తల్లిదండ్రుల కమిటీలో కొనసాగుతూ గురుకులాల అభివృద్ధికి అనేక ఉద్యమాలు చేశారని పేర్కొన్నారు. ఈ స్వేరో నెట్వర్క్ లోకి ఎంతోమందిని భాగస్వాములు చేయడానికి అహర్నిశలు కృషి చేశారని ఆమె సేవలను గుర్తు చేశారు. అలాంటిది ఈరోజు ఆమె మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని, ఆమె ఇద్దరు బిడ్డలకు స్వేరో నెట్వర్క్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్వేరో చరిత్రలో గొప్ప నియమం ఈ కడుపు చల్ల కార్యక్రమమని కళ్ళు సీసా లతో,, మందు బాటిల్లతో కాదు పాలు,పండ్ల రసాలతో ఆత్మీయ పలకరింపు కార్యక్రమం చేయడం రేపటి తరానికి చక్కటి దిక్సూచి అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటు చేసిన సూర్యాపేట జిల్లా కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆధ్వర్యంలో సేకరించిన సుప్రీం స్వేరో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సమక్షంలో రాణి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్వేరో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మామిడాల ప్రవీణ్ కుమార్, చీఫ్ కన్వీనర్ బల్గూరి దుర్గయ్య, స్వేరో రాష్ట్ర అధ్యక్షుడు చిలక బత్తిని వీరన్న,తల్లిదండ్రుల కమిటీ జిల్లా అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు మచ్చ నరసయ్య, రాష్ట్ర నాయకులు దాసరి శ్రీను, మాతంగి రాములు, జాన్ కుమార్, కొండగడుపుల ఎల్లయ్య, ఆకారపు భాస్కర్, చెరుకుపల్లి లక్ష్మణ్,మర్రి శోభ, ఎలిజబెత్, నకిరేకంటి వెంకట్, దారమల్ల ప్రకాష్, చెడుపంగు నాగార్జున, మంద సుజాత, రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పాల్గొని రాణికి నివాళులర్పించారు.


# విద్యార్థులు ప్రతిభ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలి

**దామరచర్ల,మార్చి 02,మన సాక్షి:**




దామరచర్ల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాలను దామరచర్ల కేంద్రంలో విడుదల చేశారు అనంతరం మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు దీరవత్ శ్రీను నాయక్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు మొదటిసారిగా కామన్ పేపర్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరైయే విద్యార్థులలో ఆందోళన భయం లాంటి వి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతాయని అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంంటుందని ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న ఉపాధ్యాయులు సత్యనారాయణ జాన్ పీటర్ శ్రీను హనుమంతు శంకర్ ఎస్ఎఫ్ఐ నాయకులు చరణ్ శంకర్ హుస్సేన్ సందీప్ భార్గవ్ రాజేందర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎల్ఆర్



**దామరచర్ల,మార్చి 02,మన సాక్షి:**

దామరచర్ల మండలం గణేష్ పాడ్ గ్రామంలో నిర్వహించిన శ్రీ హనుమ సీతా సమేత రామలక్ష్మణుల ఆలయంలో ధ్వజ స్తంభం ప్రతిష్ఠ మరియు బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గ్రామస్థులతో కలసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో గ్రామస్థులు అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రత్యేక



**కంగ్టి, మార్చి 02, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో జమ మసీదులో పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలు ప్రతి ముస్లిం సోదరులు ఉండాలని ఇమామ్ నయ్యర్ ఆజం అన్నారు. ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రంజాన్ మాసంలో ప్రత్యేకంగా తరావీహ్ నమాజ్ ఉంటుందని పేర్కొన్నారు. నెలవంక దర్శనమివ్వడంతో ఉపవాస దీక్షలు ప్రారంభమైనట్లు తెలిపారు. మళ్లీ నెలవంక కనిపించేంతవరకు ఉపవాస దీక్షలు ఉంటాయని చెప్పారు. తెలిపారు. ప్రతి ముస్లిం సోదరులు మహమ్మద్ ప్రవక్త చూపిన మార్గంలో నడవాలని సూచించారు. పవిత్ర రంజాన్ మాసంలో అల్లాహ్ మెప్పు కోసం నెలరోజులపాటు కఠోర మైన ఉపవాస దీక్షలు పాటించి, ఈ నెలలో ఖురాన్ పఠనం తరవీహ్ నమాజ్ తప్పకుండా ఆచరించి పుణ్య ఫలాలు పొందడం గొప్ప ధార్మిక సంకల్పమని కొనియాడారు. జీవితంలో సంపదన డబ్బు కంటే ఆధ్యాత్మిక చింతన ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో దీక్ష దారులు గ్రామ ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు క్రిష్ణమూర్తికి పరామర్శ



**రామసముద్రం,మార్చి 02, మన సాక్షి:**

అన్నమయ్య జిల్లా మండలంలోని చంబకూరు గ్రామ పంచాయతీకి చెందిన బిజెపి సీనియర్ నాయకులు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి పై గత నెల ఫిబ్రవరి 25వ తేదీన జరిగిన భౌతిక దాడి సంఘటన సందర్భంగా ఆదివారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు టిటిడి పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్, 2019 మదనపల్లి అసెంబ్లీ అభ్యర్థి బండి ఆనంద్, మదనపల్లి అసెంబ్లీ కన్వీనర్ భగవాన్, రాష్ట్ర యువమోర్చా అధ్యక్షులు మిట్టా వంశీ క్రిష్ణ తదితరులు క్రిష్ణమూర్తిని చెంబకూరులోని తన నివాసంలో పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని శ్రీ వాళీశ్వర స్వామి దేవస్థానం దీక్షతులు లోకనాథ్ స్వామి సుమారు 1000 సంవత్సరాల నుండి వంశపారం పర్యంగా పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వారికి కొంతమంది అడ్డు తగులుతున్నారని, పూజా కార్యక్రమాలకు ఇబ్బందులు కలిగిస్తున్న నేపథ్యంలో హిందూ మనోభావాలు దెబ్బ తినకుండా లోకనాథ్ దీక్షతులకు క్రిష్ణమూర్తి మద్దతుగా మాట్లాడటంతో మండలంలో కొంతమంది నాయకులు ఎమ్మెల్యే పేరు చెప్పుకొని ఆయనపై భౌతిక దాడి చేసినందుకు వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని క్రిష్ణమూర్తికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారద రెడ్డి, జర్మన్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, మండల అధ్యక్షులుఇంజం ఆనంద్ కుమార్, నెల్లూరు జిల్లా యువ మోర్చా ఇన్చార్జ్ శ్రీనివాసులు, శేఖర్, వీరకుమార్, చలపతి,సుబ్రహ్మణ్యం, రామన్న, బ్రాహ్మణులు ఆర్యవైశ్య సంఘం నాయకులు, పాల్గొనడం జరిగింది.

# కారు ప్రమాదంలో మహిళకు గాయాలు

**రామసముద్రం,మార్చి 02,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా కారుప్రమాదంలో మహిళ గాయపడిన ఘటన ఉమ్మడి చిత్తూరు జిల్లా సోమల మండలంలో ఆదివారం రోడ్డు ప్రమాదం జరిగింది. స్థానికుల కథనం మేరకు రామసముద్రం మండలం ఊలపాడు పంచాయతీ నర్సాపురానికి చెందిన 8 మంది కారులో వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు ప్రయాణమయ్యారు. సోమల పాత ఎమ్మార్వో కార్యాలయం వద్ద రోడ్డుపైకి వచ్చేందుకు జేసీబీ ప్రయత్నిస్తుండగా. ఒకదానిని ఒకటి అదుపుతప్పి ఢీకొన్నాయి. ప్రమాదంలో కారులోని భాగ్యమ్మకు గాయాలు కాగా సదుం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# ప్రజావాణి రద్దు: కలెక్టర్ సత్య ప్రసాద్

**జగిత్యాల, మార్చి2,(మన సాక్షి)**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం 3న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ సత్య ప్రసాద్ వెల్లడించారు.

# ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు

**అర్వపల్లి,మార్చి 02,మన సాక్షి:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో స్పీకర్ గా ఉండి మావోయిస్టుల దుశ్చర్య కు ప్రాణాలు అర్పించిన దుద్దిల్ల శ్రీపాద రావు సేవలు మర్చిపోలేను అని అర్వపల్లి ఇన్చార్జి ఎంపీడీవో తిరునగరు గోపి అన్నారు. దుద్దిళ్ళ శ్రీపాదరావు 88వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ సూచనతో మండల కేంద్రంలో వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రస్తుత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తండ్రిగారైన శ్రీపాదరావు రాష్ట్రానికి ఎ నలేని సేవలు చే, తెలిపారు ఈ కార్యక్రమంలో, సీనియర్ అసిస్టెంట్ నరసింహారాజు, జూనియర్ అసిస్టెంట్ శిల్పిక, ఈపిఓ కంభంపాటి సంతోష్ గౌడ్, ఓఎస్ మర్రి రాములు ముదిరాజ్ పాల్గొన్నారు.

# 5న కలెక్టరేట్ ముందు ధర్నాను విజయవంతం చేయాలి




**సూర్యాపేట,మార్చి 02,మన సాక్షి:**

పంటలకు మద్దతు ధర, ఉత్పత్తి ఖర్చుల నియంత్రణ చట్టం చెయ్యాలని, రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మార్చి 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా( ఎస్ కే యం) జిల్లా కన్వీనర్ లు మల్లు నాగార్జున రెడ్డి, మందారి డేవిడ్ కుమార్,వరికుప్పల వెంకన్న అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్ లో సంయుక్త కిసాన్ మోర్చా సమావేశంలో వారు మాట్లాడుతూ మద్దతు ధర నూటికి 70 శాతం ప్రజలు వ్యవసాయ రంగంపై ఆధారపడి ప్రజలు జీవిస్తున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులతో మనిషి బ్రతుకుతున్నప్పటికీ పాలకులకు మాత్రం రైతులు వ్యవసాయం పట్టింపు లేదన్నారు. పైగా ఆరుగాలం కష్టం పండించిన పంటలను మార్కెట్లో దోచుకునే విధంగా, రైతుల భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే విధంగా చట్టాలను రూపొందించి తమ నైజాన్ని తేట తెల్లం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాలకులు ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసం రైతులకు ఆశాజనకమైన హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకుండా తాత్సారం చేస్తూ మోసం చేస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే రెండు లక్షల రుణమాఫీ రైతు భరోసా అన్నారు. రైతులకు వెంటనే పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. సన్నధాన్యానికి క్వింటాకు500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదని ఆరోపించారు. రైతులందరికీ రైతు భరోసా అమలు చేయాలని కోరారు. ఎస్సారెస్పీ నీటిని విడుదల చేసి తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ నియోజకవర్గ రైతాంగాన్ని కాపాడాలని కోరారు. రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మార్చి 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ లు నల్లెడ మాధవరెడ్డి, మట్టిపల్లి సైదులు, దండ వెంకట్ రెడ్డి, కునుకుంట్ల సైదులు పాల్గొన్నారు.

# కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి



**అర్వపల్లి,మార్చి 02,మన సాక్షి:**

ఎస్.ఎల్ బి.సి సొరంగ మార్గం ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు నష్టపరిహారంతో పాటు వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలే బోయిన కిరణ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ, గత ప్రభుత్వం అసమర్థతతో 10 సంవత్సరాల నుండి మరమ్మత్తు పనులు చేయకపోవడంతో నీరు నిల్వ ఉండి, వర్షం నీ రు ఆగిపోవడం, భూమి పొరలు దెబ్బతిని సొరంగ మార్గము ప్రమాదం జరిగిందని అన్నారు. కార్మికులకు వారి కుటుంబాలకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం చెల్లించాలని అన్నారు.

# యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నిక

**నడిగూడెం మర్చి 02,మన సాక్షి :**



రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహేందర్ గౌడ్ కోరారు. ఆదివారం మండలంలోని ఎక్లాసు గాని పేట గ్రామంలో తండాలో యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో నూతన గ్రామ శాఖ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ సభ్యులంతా పార్టీ బలోపేతానికి ప్రభుత్వ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు గెలుపుకు కృషి చేయాలన్నారు. యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బొల్లి కొండ నాగేందర్ తాండ అధ్యక్షుడిగా భూక్య నరేష్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దేవ బత్తిని రమేష్ మండవ నర్సయ్య పాల్గొన్నారు

# ఒత్తిడిని అధిగమించి పరీక్షలకు సిద్ధం కావాలి: కలెక్టర్ సిక్త పట్నాయక్

**నారాయణపేట టౌన్, మార్చ్02 మనసాక్షి :-**



భయాందోళనలను దూరం చేసుకుని ఒత్తిడిని అదిగమనిస్తూ పరీక్షలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. జిల్లా కేంద్రం సమీపంలో గల స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో ఆదివారం నిర్వహించిన పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతల బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లడానికి ఇలాంటి టాలెంట్ టెస్టులు ఎంతో ఉపయోగపడతాయని, ప్రతి ఒక్కరూ శ్రద్ధ, ఏకాగ్రతను కలిగి పరీక్షల్లో విజయం సాధించాలని సూచించారు. 22 సంవత్సరాలుగా నిర్విరామంగా విద్యార్థుల కోసం టెస్టును నిర్వహించడం అభినందనీయమన్నారు. పాఠశాలల్లో ఇప్పటికే సిలబస్ పూర్తి కావడంతో రివిజన్ పై దృష్టి సారించాలని, గ్రాండ్ టెస్ట్ లపై ఫోకస్ పెట్టాలని కోరారు. ఇలాంటి పోటీ పరీక్షలు రాయడం వల్ల విద్యార్థులు తమ స్థాయిని గుర్తించి, వార్షిక పరీక్షలకు మరింత సిద్ధం కావడానికి దోహదం చేస్తాయన్నారు. అదేవిధంగా విద్యార్థులు పరీక్షల సమయంలో ఆరోగ్యం పై శ్రద్ధ చూపించాలని, మిత ఆహారాన్ని తీసుకోవాలని, యోగ, వ్యాయామం, ధ్యానం చేయాలని సూచించారు. అనంతరం జిల్లా టాపర్లుగా నిలిచిన ముగ్గురు ప్రభుత్వ, మరో ముగ్గురు ప్రైవేటు విభాగాల్లోని విద్యార్థులకు నగదు బహుమతులు అందించారు.

**రాష్ట్రంలోనే మొదటి స్థానం సాధించాలి: ఎమ్మెల్యే చిట్టెం ఫర్ణికరెడ్డి**

పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నారాయణపేట జిల్లా రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలవాలని ఎమ్మెల్యేచిట్టెం ఫర్ణికరెడ్డి కోరారు. పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందించిన ఎమ్మెల్యే వారిని ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఈ క్రమంలో జిల్లాలోనూ విద్యారంగంలో బాలికలదే పై చేయిగా ఉందని అన్నారు. పదవ తరగతి పరీక్షలతోపాటు భవిష్యత్తులో అన్ని రంగాల్లోనూ మహిళలు రాణించే విధంగా కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు సైతం బాలిక విద్యను ప్రోత్సహించాలని, అన్ని విషయాల్లోనూ అమ్మాయిలకు తోడ్పాటున అందించాలని కోరారు. ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. అనంతరం పాఠశాలల వారీగా టాపర్లకు బహుమతులు అందించారు.

చదువుతో పాటు విద్యార్థులు మానవతా విలువలను పెంపొందించుకోవాలని విశ్వ మానవతా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కల్లూరి శ్రీనివాస్ చౌదరి అన్నారు. పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ టాపర్లకు నిర్వహించిన ప్రేరణ తరగతులకు ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. చిన్నతనం నుంచే పిల్లలకు సాంస్కృతి, సాంప్రదాయాలను నేర్పించాలన్నారు. తల్లిదండ్రులు, గురువుల పట్ల భక్తి, గౌరవం కలిగి ఉండాలన్నారు. పరీక్షల సమయంలో మంచి ఆహారం, చక్కటి నిద్ర ఉండాలని, నిర్లక్ష్యం లేకుండా చదువుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. అంతకుముందు టెన్త్ విద్యార్థులకు వార్షిక పరీక్షలలో వ్యవహరించే విధానాలపై సూచనలు చేశారు. నూతనంగా ప్రవేశపెట్టిన బుక్ లెట్ విధానం, ఓఎంఆర్ షీట్ పై అవగాహన కల్పించారు. విషయాల వారీగా సీనియర్ సబ్జెక్ట్ టీచర్లు మెలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, నిర్వాహకులు షేర్ పారిజాత, కృష్ణారెడ్డి, ఏఎంఓ విద్యాసాగర్, సెక్టోరియల్ అధికారి నాగార్జున్ రెడ్డి, ఏపీవో సురేష్, ఎంఈఓ బాలకిష్టప్ప, డీఎస్ఓ భాను ప్రకాష్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ, రఘురామేశ్వర్, రాజేష్ కుమార్, సాక రవి, కృష్ణ, గోపాల్, భగవంతు రెడ్డి పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్

**తిరుమలగిరి (సాగర్) మార్చి 02, మన సాక్షి :**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రం స్థానిక జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు పరీక్ష నిర్వహించడం జరిగింది అనంతరం నాగార్జున సాగర్ డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్ మాట్లాడుతూ మొదటిసారిగా కామన్ పరీక్షలు రాయడానికి సిద్ధమవుతున్న తరుణంలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు మరియు మొదటిసారి పరీక్షలకు హాజరై విద్యార్థులలో ఆందోళన భయం లాంటివి ఉండకుండా విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయడం కోసం ఈ ప్రతిభా పరీక్షలు ఉపయోగపడుతుంది అన్నారు. విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో నిలబడాలంటే విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మాటలతో పాస్ అయి ఉన్నత స్థానాలకు ఎదగాలని భారత విద్యార్థి పేడరేషన్ ఎస్ఎఫ్ఐ కోరుకుంటున్నారు. ప్రభుత్వ ,ప్రవేట్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో చదువుకునే పేద మధ్య తరగతి విద్యార్థులు తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా చదివితే కచ్చితంగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని అన్నారు విద్యార్థినీ విద్యార్థులు శ్రమ మీ ఆయుధం అయితే విజయం మీ బానిస అవుతుందని సంగతి గుర్తుంచుకోవాలని అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఎప్పుడు బంద్ లు ఆందోళనలు కార్యక్రమాలు కాకుండా విద్యార్థులకు మోడల్ టాలెంట్ టెస్ట్, మోడల్ ఎంసెట్, మరియు విద్యార్థులకు క్రీడా పోటీ లాంటి నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివ ,మధు,గోపి,తే తదితరులు పాల్గొన్నారు.

# వజ్రతేజ రైస్ మిల్లును పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నల్లగొండ, మార్చి 02,మన సాక్షి:**

అణుమల (హాలియ) మండలం లోని వజ్ర తేజ రైస్ క్లస్టర్ ప్రైవేట్ లిమిటెడ్ ను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదివారం సందర్శించారు. వజ్ర తేజ రైస్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ లో ఉత్పత్తి అవుతున్న బియ్యం నాణ్యత ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,ఫిలిప్పీన్స్ దేశ ప్రభుత్వ అధికారులు, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ జె. హరీష్, వజ్రతేజ రైస్ మేనేజింగ్ డైరెక్టర్ చిట్టిపోలు యాదగిరి , హాలియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ పేలపూడి బాలకృష్ణ ,వజ్రతేజ రైస్ డైరెక్టర్స్ చిట్టిపోలు వేంకటేశ్వర్లు , కుక్కడపు రమేష్ , చిట్టిపోలు రంజిత్ , కొత్త సుదర్శన్ ,జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మేనేజర్ చిత్తనూరి పవన్ కుమార్ , అనుముల మండల ఇంఛార్జి తహశీల్దార్ .రఘు , పెద్దవూర డిప్యూటీ తహశీల్దార్ ముక్తార్, తదితరులు ఉన్నారు.

# బొడ్రాయి ప్రతిష్టలో పాల్గొన్న నల్లమోతు సిద్దార్థ

**దామరచర్ల,మార్చి 02,మన సాక్షి:**

దామరచర్ల మండలంలోని గణేష్ పహాడ్ గ్రామంలోని శ్రీ సీతారాముల స్వామి వారి నూతన ద్వజ స్థంభ ప్రతిష్ఠాపన గ్రామ బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ యువనేత నల్లమోతు సిద్ధార్ధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ఆలయ కమిటీ సభ్యులు సిద్ధార్థ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం శ్రీ సీతారాముల స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.గ్రామ పార్టీ యువకులు, మహిళలు పెద్దఎత్తున ఆయనకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో అంగోతు హాతీరాం నాయక్, సోము సైది రెడ్డి, బాల సత్యనారాయణ, రమావత్ సైదు నాయక్, సైదా నాయక్, గొరియా నాయక్, మేశ్య నాయక్, రమేష్ నాయక్, కృష్ణా నాయక్, చలపతి, వెంకట రెడ్డి, రఫీ భాయ్, శ్రీను నాయుడు, గొరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవితాలు మనకు వ్యక్తిత్వ వికాస పాఠాలు: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి, ధర్మారం,మార్చి- 02: మన సాక్షి,**

మహనీయుల జీవితాల నుంచి మనం అనేక వ్యక్తిత్వ వికాస పాఠాలను నేర్చుకోవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన స్వర్గీయ దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పాల్గొన్నారు. దుదిల్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి దుదిల్ల శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దుదిల్ల శ్రీపాదరావు జీవిత ప్రస్థానాన్ని కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్ చదివి వినిపించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మారుమూల ప్రాంతమైన ధన్వాడలో పుట్టి శాసనసభ స్పీకర్ స్థాయికి ఎదిగిన మహనీయులు దుద్దిల శ్రీపాదరావు అని, ప్రతి ఒక్కరితో మంచిగా వ్యవహరిస్తూ తన జీవితం కొనసాగించారని అన్నారు. న్యాయవాదిగా వృత్తి కొనసాగిస్తున్న సమయంలో ప్రజల ఆకాంక్షల మేరకు రాజకీయాల్లోకి వచ్చి సర్పంచ్ స్థాయి నుంచి శాసనసభ స్పీకర్ స్థాయికి ప్రజల ఆశీర్వాదంతో ఎదిగారని, నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్న వ్యక్తి శ్రీపాద రావు అని అన్నారు. మహనీయుల జయంతి వేడుకలు నిర్వహించడం ద్వారా వారి జీవితంలోని ముఖ్యంశాల నుంచి మనం వ్యక్తిత్వ వికాస పాఠాలు అనేకం నేర్చుకోవచ్చని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక మంది స్థానిక నాయకుల జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని, అదే రీతిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు దుద్దిల్ల శ్రీపాద రావు జయంతి జరుపుకోవడం చాలా సంతోషకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ సురేష్, డీఈఓ మాధవి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# కురబలకోట వైసీపీలో పదవుల పంట

**మదనపల్లె, మార్చి 02, మన సాక్షి:**



కురబలకోట మండల వైసీపీ నాయకులకు పదవుల పంట పండింది. మండల స్థాయి నుండి నియోజక వర్గ స్థాయి పార్టీ పదవులు లభించాయి. దీంతో పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మండల పార్టీ కన్వీనర్ గా ఉన్న కోళ్ల వాసుదేవరెడ్డికి తంబళ్లపల్లె నియోజక యూత్ అధ్యక్షుడిగా నియమించారు. పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడిగా ఎంపీటీసీ ముదివేటి ఆనందరెడ్డి, నియోజక వర్గ ఆర్టీఐ విభాగ అధ్యక్షులుగా ఎ. కులదీఫ్ రెడ్డి, నియోజక వర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులుగా కురబలకోట బాబీ, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా వెంకటమోహన్ ను నియమిస్తూ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది

# ఉమ్మడి జిల్లా స్థాయి యోగాసన పోటీలో విజేతలకు అభినందనలు



**మిర్యాలగూడ, మార్చి 02, మన సాక్షి:**

తెలంగాణ యోగ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి యోగాసన పోటీలు సూర్యాపేట బ్రహ్మణ మండపంలో ఆదివారం నిర్వహించారు.ఈ పోటీలలో మిర్యాలగూడ యోగా క్లబ్ సాధకులు గుడిపాటి కోటయ్య, కంచర్ల శ్రీనివాసరెడ్డి, బీరవెల్లి సతీష్ రెడ్డి, యన్. దుర్గాప్రసాద్, ఎం అంజిరెడ్డి లు ప్రథమ, ద్వితీయ , తృతీయ బహుమతులు పొందారు. బహుమతులు పొందిన యోగసాధకులను గురూజీలు అభినందించారు.ఈ సందర్భంగా యోగా క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు చీదళ్ల వెంకటేశ్వర్లు, కోలా సైదులు గురూజీలు మాట్లాడుతూ నిత్యం యోగా సాధన చేయడం వల్ల ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యమే ఈరోజు మనిషికి నిజమైన ఐశ్వర్యమని ప్రతి ఒక్కరూ యోగా సాధన చేయాలని ఈ యోగాను అంతర్జాతీయ స్థాయిలో నిలుపుతూ అందరికీ మిర్యాలగూడ క్లబ్ ఆదర్శంగా ఉండే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగా సాధకులు పైడిమర్రి సురేష్, కర్నాటి శేఖర్, ఆలంపల్లి శ్రీనివాస్, బొగ్గరపు శ్రీనివాస్, దోమలపల్లి నాగయ్య, పోలిశెట్టి లక్ష్మయ్య, రాచయ్య, శంకర్, స్వాతి పాల్గొన్నారు.

# ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్ద పటిష్టమైన భద్రత





**నల్లగొండ, మార్చి 02,మన సాక్షి:**

## కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు

## 530 మంది అధికారులు, సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు: జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ కు అర్జాలబావి వేర్ హౌస్ గోడౌన్స్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన ముందస్తు ప్రణాళికతో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత జిల్లా పరిధిలో ఏ చిన్నపాటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దాదాపు 530 మంది అధికారులు, సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బీఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని నలుగురు కంటే ఎక్కువగా గుంపులు గుంపులుగా తిరగటం చేయకూడదని తెలిపారు. అదేవిధంగా అభ్యర్థులు, ఏజెంట్లు లెక్కింపునకు హాజరు అయ్యే అధికారులు సెల్ ఫోన్లు, నిషేధిత వస్తువుల అయిన అగ్గిపెట్టెలు, లైటర్, ఇంక్ బాటల్స్, లిక్విడ్, వాటర్ బాటిల్ , పేలుడుకు కారణమయ్యే ఎలాంటి వస్తువులను లెక్కింపు కేంద్రాల్లోకి తీసుకురాకూడదని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులకు హాజరయ్యే ప్రధాన ఏజెంట్లు/కౌంటింగ్ ఏజంట్లు/మీడియా ప్రతినిధులు ఎన్నికల అధికారి జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డు తప్పక వెంట ఉంచుకొని తనిఖీలు చేసే పోలీసు సిబ్బందికి సహకరించాలని కోరారు. వాహనాలకు ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా కేటాయించిన పార్కింగ్ స్థలం లోనే వాహనాలు పార్క్ చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు.

# నీళ్లు పాతాళానికి.. నిధులు ఢిల్లీకి..

ఎల్లారెడ్డిపేట: "ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కిన తర్వాత నీళ్లు పాతాళానికి చేరాయి.. నిధులు ఢిల్లీకి వెళ్లాయి.. నియామకాలు గాలికి పోయాయి.. ఇప్పటి వరకు 450 మంది రైతులను ఈ సర్కారు పొట్టనపెట్టుకుంది.. రాబోయే 48 గంటల్లో వ్యవసాయానికి సరిపడా సాగునీటిని విడుదల చేయకపోతే నేనే స్వయంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఛాంబర్ ఎదుట ధర్నా చేస్తా.." అని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం దేవునిగుట్టతండాలో సాగునీరు అందక ఎండిన వరిపొలాలను ఆదివారం సాయంత్రం ఆయన పరిశీలించారు. నీరులేక ఇబ్బందులు పడుతున్నామంటూ విలపించిన గిరిజన మహిళా రైతులను కేటీఆర్ ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అంటే కాళేశ్వరం అని, కాంగ్రెస్ కరువు తీసుకొచ్చిందని రాష్ట్ర రైతులు చర్చించుకుంటున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి కేసీఆర్‌పై ఉన్న ద్వేషం, కోపం, పగే దీనికి కారణమని దుయ్యబట్టారు. "మేడిగడ్డ బ్యారేజీలో నెర్రెను కాంగ్రెస్ పాలకులు అతిపెద్ద ప్రమాదంగా చూపుతున్నారు. కాళేశ్వరం స్టేజ్ 2 కింద తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ వరకు పంటలు చేతికందకుండా పోయే దుస్థితి నెలకొంది. మధ్యమానేరులో ప్రస్తుతం ఉన్న 15 టీఎంసీల నీటినుంచి ఒక టీఎంసీని మల్కపేట రిజర్వాయరుకు విడుదల చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# నువ్వే నా స్ఫూర్తి..





ప్రీతమ్ జుకల్కర్, సమంత మధ్య ఉండే రిలేషన్ అందరికీ తెలిసిందే. అసలు ప్రీతమ్ వల్లే సమంతకు విడాకులు అయ్యాయ్ అనే రూమర్లు కూడా వచ్చాయి. అయితే ప్రీతమ్ మాత్రం తాను సమంతను ఎప్పుడూ సోదరిభావంతోనే చూశానని, సోదరి అని పిలుస్తాను అంటూ చెప్పుకొచ్చాడు. ఇక సమంత నటిగా 15 ఏళ్లు కంప్లీట్ చేసుకున్న సందర్భంగా ప్రీతమ్ పోస్ట్ వేశాడు.

సమంత ఏ మాయ చేశావే సినిమాతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. సమంత నటిగా మొదలు పెట్టి 15 ఏళ్లు అవుతోంది. ఈ పదిహేనేళ్ల కెరీర్ మీద సమంత స్టైలిస్ట్ ప్రీతమ్ జుకల్కర్ స్పందించాడు. సమంత, ప్రీతమ్ రిలేషన్ మీద ఒకప్పుడు దారుణమైన విమర్శలు వచ్చాయి. సమంత, నాగ చైతన్య విడిపోవడానికి కారణం కూడా ప్రీతమ్ అని అన్నారు. కానీ చివరకు ప్రీతమ్ నోరు విప్పాడు. నేను సమంతను అక్కా అని సంభోదిస్తాను.. ఈ విషయం చైతన్యకి కూడా తెలుసు.. ఆయన నోరు విప్పకపోవడం బాధగా అనిపించింది అంటూ ప్రీతమ్ నేషనల్ మీడియాతో ముచ్చటించిన సంగతి తెలిసిందే. తాజాగా సమంతపై ప్రీతమ్ పోస్ట్ వేశాడు. ఏ మాయ చేశావే రిలీజ్ అయి 15 ఏళ్లు అయిన సందర్భంగా.. నటిగా సమంతకు 15 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా ప్రీతమ్ వేసిన పోస్ట్ అందరినీ ఆకట్టుకుంటోంది. నువ్వెల్లప్పుడూ నాలో స్ఫూర్తినింపుతావ్.. కేవలం నాకు మాత్రమే కాదు.. చాలా మందికి స్ఫూర్తినిస్తుంటావ్.. నా లైఫ్, కెరీర్‌కు నువ్వే మూలస్థంభం.. నీ జర్నీలో నేను భాగమైనందుకు ఎంతో గర్విస్తుంటాను.. నీకు ఎంత రుణపడి ఉన్నానో.. మాటల్లో చెప్పలేను.. నువ్వింకా ఇలా ఎంతో సాధించాలి.. ఇంకెంతో ముందుకు వెళ్తుండాలని కోరుకుంటున్నాను అని ప్రీతమ్ పోస్ట్ వేశాడు.

ప్రీతమ్ ఒళ్లో కాళ్లు పెట్టుకుని సోఫాలో సమంత పడుకుని ఉన్న ఓ ఫోటో టాలీవుడ్‌ను, సోషల్ మీడియాను షేక్ చేసింది. అదే వీరిద్దరి మొదటి ఫోటో.. అందులో లవ్యూ అని కూడాపెట్టడం.. వారిద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం గురించి రకరకాలుగా మాట్లాడుకున్నారు. అయితే కొంత సేపటికే ఆ ఫోటోను సమంత డిలీట్ చేసింది. కానీ అంతలోపే జరగాల్సిన నష్టం జరిగింది.



టాలీవుడ్ హీరో నితిన్ బ్లాక్ బస్టర్ కొట్టి చాలా కాలమైంది. 'చెక్' 'మాస్ట్రో' 'మాచర్ల నియోజకవర్గం' 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర ఫెయిల్ అయ్యాయి. దీంతో ఈసారి ఎలాగైనా సక్సెస్ ట్రాక్ ఎక్కాలని గట్టిగా ఫిక్స్ అయిన నితిన్.. ఇప్పుడు శ్రీలీలతో కలిసి 'రాబిన్ హుడ్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు రావడానికి రెడీ అవుతున్నాడు. మార్చి నెలాఖరున ఈ సినిమా రిలీజ్ కానుంది. తాజాగా మేకర్స్ ఓ ఫన్నీ మేకింగ్ వీడియోని పంచుకున్నారు.

నితిన్, శ్రీలీల హీరో హీరోయిన్లుగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'రాబిన్ హుడ్'. 'ఎక్స్ట్రా ఆర్డినరీ మ్యాన్' తర్వాత వీరిద్దరూ జంటగా నటిస్తున్న సినిమా ఇది. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కుతోంది. ఇప్పటికే దాదాపుగా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం.. మార్చి 28న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మహా శివరాత్రి సందర్భంగా చిత్ర యూనిట్ ఓ మేకింగ్ వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేసారు.

'రాబిన్‌హుడ్' తెరవెనుక ఉన్న జరిగిన సన్నివేశాలను చూపించే ఈ మేకింగ్ వీడియో ఆకట్టుకుంటోంది. ఎంతో ఉత్సాహంగా, సందడి వాతావరణంలో ఈ షూటింగ్ జరిగినట్లు తెలుస్తోంది. నటీనటులు, టెక్నిషియన్స్ మధ్య ఎలాంటి స్ట్రాంగ్ బాండింగ్ ఉందనేది కూడా ఈ

## ఆస్కార్ అవార్డ్ మీదే కన్నేసిందిగా!

వీడియోలో కనిపిస్తోంది. సెట్‌లో ఒకరు మీద ఒకరు జోకులు వేసుకుంటూ, ఎంజాయ్ చేస్తూ షూట్ చేసినట్లుగా అర్థమవుతోంది. ఈ సందర్భంగా "నాకు ఆస్కార్ రావాలి" అని శ్రీలీల ఫన్నీగా అనడమే కాదు.. మైక్ తీసుకొని పాట పాడటాన్ని కూడా మనం చూడొచ్చు. దీనికి నెటిజన్లు స్పందిస్తూ.. శ్రీలీల ఆస్కార్ అవార్డ్ మీదే కన్నేసిందిగా అంటూ ఫన్నీ కామెంట్స్ పెడుతున్నారు. అలానే "సాంగ్ చాలా బాగుంది, మిగిలింది ఏమీ లేదు" అంటూ శ్రీలీలను నితిన్ ఎగతాళి చేయడాన్ని.. బాతు డ్యాన్స్ అని కొరియోగ్రఫీపై కామెంట్స్ చేయడాన్ని ఈ వీడియోలో చూపించారు. "ఇది జస్ట్ బిగినింగ్ మాత్రమే అని.. థియేటర్లలో ఎంటర్టైనింగ్ అడ్వెంచర్ ప్రారంభం కావడానికి ఇంకా 30 రోజులు మాత్రమే ఉంది" అని మేకర్స్ పేర్కొన్నారు. ఓ యాక్షన్ అడ్వెంచర్ హీస్ట్ కామెడీగా 'రాబిన్‌హుడ్' సినిమా రూపొందుతోంది. ఇందులో నితిన్ ధనవంతులను దోచుకునే హనీసింగ్ గా కనిపిస్తే.. ధనవంతురా లైన యువతిగా శ్రీలీల కనిపించనుంది. ఇందులో రాజేంద్ర ప్రసాద్, వెన్నెల కిషోర్. మైమ్ గోపీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీజర్ సినిమాపై ఇంట్రెస్ట్ కలిగించింది. దీనికి జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చారు. కోటి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవి శంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఐదేళ్ల తర్వాత 'రాబిన్ హుడ్' ఎలాంటి సక్సెస్ సాధిస్తుందో చూడాలి.



## ఈటాలెంట్ కూడా ఉందా?

హీరో రామ్ ప్రస్తుతం కెరీర్‌లో కాస్త వెనుక పడ్డాడనే చెప్పుకోవచ్చు. సరైన హిట్టు కొట్టి చాలా కాలమే అవుతుంది. మాస్ ఇమేజ్ కోసం పరితపిస్తూ ఇన్నేళ్లు కష్టపడ్డ రామ్.. ఇప్పుడు రూట్ మార్చినట్టుగా కనిపిస్తోంది. మహేష్ బాబు. పి దర్శకత్వంలో ఓ ఫీల్ గుడ్ రొమాంటిక్ మూవీని చేస్తున్నాడు. స్కంధ తరువాత రామ్ మీద ఎన్ని రకాల విమర్శలు వచ్చాయో అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు తనకు సూట్ అయ్యే కథలతో రామ్ రాబోతోన్నాడనిపిస్తోంది.

హీరో రామ్ ప్రస్తుతం రూట్ మార్చాడు. రామ్‌కి లేడీస్‌లో ఉన్న ఫాలోయింగ్ అందరికీ తెలిసిందే. చాక్లెట్ బాయ్ ఇమేజ్‌గా రామ్‌కి ఉన్న ఫాలోయింగ్‌కు భిన్నంగా ప్రయత్నాలు చేస్తూ వచ్చాడు. కెరీర్‌లో మాస్ ఇమేజ్ కోసం కూడా రామ్ ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే బోయపాటి శ్రీనుతో కలిసి స్కంధ మూవీని చేశాడు. ఇది ట్రోలింగ్ మెటీరియల్‌గా మిగిలింది. అయితే పెట్టిన డబ్బులు కూడా వచ్చినట్టుగా తెలుస్తోంది. ఇక ఈ మూవీకి సీక్వెల్ ఉంటుందని అప్పట్లోనే ప్రకటించారు.

స్కంధ 2 వస్తుందా? లేదా? అన్నది పక్కన పెడితే.. ఇప్పుడు మాత్రం రామ్ పూర్తిగా మారిపోయాడు. కూల్ లుక్స్‌లో కనిపిస్తున్నాడు. ఓ పది, పదిహేనేళ్లు వెనక్కి వెళ్లినట్టుగా అనిపిస్తోంది. కాలేజ్, లవ్ అంటూ మళ్లీ వెనక్కి వెళ్లినట్టుగా ఉన్నాడు. ప్రస్తుతం రామ్ లుక్స్ చూస్తేనే మంచి రొమాంటిక్ లవ్ స్టోరీని చేస్తున్నాడని అర్థం అవుతోంది. రీసెంట్‌గానే పాలిటెక్నిక్ కాలేజ్‌లో షూట్ చేసిన సంగతి తెలిసిందే.



రాజమండ్రి పరిసర ప్రాంతాల్లోనూ ఈ మూవీ షూటింగ్ జరుగుతోంది. రీసెంట్‌గా ఏపీ మినిస్టర్ కందుల దుర్గేశ్ కూడా రామ్‌ను మర్యాదపూర్వకంగా సెట్‌లో కలిశాడన్న సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీకి సంబంధించిన ఓ వార్త కూడా ఇప్పుడు చక్కర్లు కొడుతోంది. రామ్ ప్రస్తుతం తన పెన్ను కదిలించాడు. హీరోలు పాటలు పాడటం సహజంగా మారింది. కానీ హీరో పాటలు రాయడం అన్నిసార్లు కుదరదు. మరీ ముఖ్యంగా తెలుగులో అయితే ఇలాంటివి జరగదు.

ప్రస్తుతం రామ్.. తన కొత్త చిత్రానికి ఓ లవ్ సాంగ్‌ను రాశారట. ఈ మేరకు రామ్ కొత్త చిత్రానికి సంబంధించిన ఈ అప్డేట్ నెట్టింట్లో వైరల్ అవుతోంది. మరి రామ్ రాసిన ఆ లిరిక్స్, పాట ఎలా ఉంటుందో అని అంతా ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రాని మైత్రీ మూవీస్ గ్రాండ్‌గా నిర్మిస్తోంది. ఈ చిత్రంలో రామ్ సరసన భాగ్య శ్రీ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం ఇదే ఏడాదిలో ఆడియెన్స్ ముందుకు రానుంది.



## ఆయన రూపమే గుర్తుకు వస్తుంది

మంచు మోహన్ బాబు సమర్పణలో, ఆయన పెద్ద కొడుకు మంచు విష్ణు హీరోగా నటిస్తోన్న తాజా చిత్రం 'కన్నప్ప'. ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహించిన ఈ ఎపిక్ హిస్టారికల్ డ్రామా ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ప్రమోషన్స్ లో భాగంగా తాజాగా ముంబైలో ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్ ను ఉద్దేశించి విష్ణు కీలక వ్యాఖ్యలు చేసారు. మంచు విష్ణు హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'కన్నప్ప'. ఇందులో రెబల్ స్టార్ ప్రభాస్ రుద్ర అనే పవర్ ఫుల్ పాత్రలో నటిస్తుండగా.. శివుడి పాత్రను బాలీవుడ్ యాక్టర్ అక్షయ్ కుమార్ పోషించాడు. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ ఈ సినిమాపై జనాల్లో ఆసక్తిని కలిగించింది. 'శివా శివా శంకరా' పాట బాగా వైరల్ అయింది. విష్ణు కెరీర్ కు కీలకమైన సినిమా కావడంతో తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు. తాజాగా ముంబైలో ఓ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్షయ్ కుమార్‌పై విష్ణు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.

'కన్నప్ప' మూవీ హిందీ ఈవెంట్ కు మంచు విష్ణుతో పాటుగా అక్షయ్ కుమార్, సీనియర్ నటి మధుబాల హాజరయ్యారు. ఈ సందర్భంగా విష్ణు మాట్లాడుతూ "అక్షయ్ కుమార్ తో ఇంతకముందు నాకు పర్సనల్ రిలేషన్ షిప్ లేదు. కానీ ఇలాంటి గొప్ప మనిషిని కలిసినందుకు నేను గ్రేట్ ఫుల్ గా ఫీల్ అవుతున్నా. ఒక యాక్టర్ గా నేను ఆయన ముందు చాలా చిన్నవాడిని. సెట్స్ లో నేను ఆయన్నుంచి చాలా నేర్చుకున్నాను. ఇండియాలోని సూపర్ స్టార్స్ లో ఆయనొకరు. క్రమశిక్షణ, సినిమా పట్ల ఉన్న అంకితభావమే అక్షయ్ ను సూపర్ స్టార్ ని చేశాయని అనుకుంటున్నాను" అని అన్నారు.

"ఈ తరంలో శివుడి గురించి ఎవరు ఆలోచించినా అక్షయ్ కుమార్ రూపమే ముందుగా గుర్తుకు వస్తుందని నేను కాన్ఫిడెంట్ గా చెబుతున్నా. ఆయన ఆ పాత్రను అంత అద్భుతంగా పోషించాడు" అని మంచు విష్ణు తెలిపారు. తాను మోహన్ బాబు కొడుకునని చెప్పడానికి గర్వపడతానని, ఆయన లేకపోతే తానొక యాక్టర్ అయ్యేవాడిని కాదని అన్నారు. తన తండ్రి కారణంగానే అక్షయ్ కుమార్ ఈ చిత్రంలో నటించాడని చెప్పారు. కన్నప్ప సినిమాలో నటించిన ప్రతి ఒక్కరూ వంద శాతం వారి పాత్రలకు న్యాయం చేశారు.. మోహన్ లాల్, ప్రభాస్ అందరూ ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారని విష్ణు చెప్పుకొచ్చారు.

'కన్నప్ప' ఆఫర్ ను రెండు సార్లు రిజెక్ట్ చేసినట్లు అక్షయ్ కుమార్ చెప్పారు. మోహన్ బాబు, విష్ణు తనకు ఎన్నోసార్లు కాల్ చేశారని, కానీ బిజీగా ఉండడంతో మాట్లాడలేకపోయానని చెప్పారు. అయితే ఇద్దరూ తన ఆఫీసుకు వచ్చి కలిసి మాట్లాడిన వెంటనే ఓకే చెప్పానని, విష్ణు మాటల్లో నిజాయతీ కనిపించిందని అక్షయ్ అన్నారు. మార్చి 1న అన్ని భాషల్లోనూ టీజర్ రిలీజ్ అవుతుందని ప్రకటించారు.

ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వంలో 'కన్నప్ప' సినిమా తెరకెక్కుతోంది. ఇందులో విష్ణు సరసన ప్రీతి ముకుందన్ హీరోయిన్ గా నటిస్తోంది. మోహన్ లాల్, కాజల్ అగర్వాల్, శరత్ కుమార్, మంచు మెహన్ బాబు, దేవరాజ్ ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్ లో మంచు విష్ణు భారీ బడ్జెట్ తో ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 25న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా విడుదల కానుంది.

## నెటిజన్ కొంటె కామెంట్..

స్టార్ హీరో సూర్యని వివాహం చేసుకున్న నటి జ్యోతిక.. కోవిడ్ పాండమిక్ కి ముందు తన సెకండ్ ఇన్నింగ్స్ ను స్టార్ట్ చేసింది. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే, మరోవైపు కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తోంది. హిందీ సినిమాల మీద ఫోకస్ పెట్టి, చెన్నై నుంచి ముంబైకి మకాం మార్చేసింది. ఇప్పటికే 'షైతాన్' చిత్రంతో మంచి విజయం సాధించింది. సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉండే జ్యోతిక.. 'డబ్బా కార్టెల్' ప్రమోషన్స్ లో భాగంగా కొన్ని ఫోటోలను ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసింది. నెటిజన్లు పెట్టే కామెంట్స్ కి తనదైన శైలిలో సమాధానమిచ్చింది.

హీరో సూర్య భార్య, నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు. గతంలో తెలుగు తమిళంతో పాటు అన్ని ప్రధాన భాషల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కింగ్ అక్కినేని నాగార్జునతో 'మాస్'.. మెగాస్టార్ చిరంజీవితో 'ఠాగూర్' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. పెళ్లి తర్వాత కొన్నేళ్లు సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు సెకండ్ ఇన్నింగ్స్ లో అదరగొడుతోంది. ప్రస్తుతం పలు క్రేజీ ప్రాజెక్ట్స్ లో నటిస్తోన్న జ్యో.. సోషల్ మీడియాలో నెటిజన్ల కామెంట్లకు రిప్లై ఇచ్చింది.

జ్యోతిక ప్రధాన పాత్రలో నటించిన 'డబ్బా కార్టెల్' వెబ్ మూవీ స్ట్రీమింగ్ కు రెడీ అయింది. ప్రమోషన్స్ లో భాగంగా గత కొన్ని రోజులుగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తోంది. ఇందులో భాగంగా తన లేటెస్ట్ ఫొటోలను ఇన్స్టాగ్రామ్ లో షేర్ చేసింది. వీటిపై నెటిజన్లు రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. "46 ఏళ్ళ వయసులోనూ 16 ఏళ్ళ అమ్మాయిలా కనిపిస్తున్నావ్" అంటూ ఆంధ్రప్రదేశ్ కి చెందిన ఓ అభిమాని కామెంట్ పెట్టాడు. దీనికి జ్యోతిక స్పందిస్తూ హార్ట్ సింబల్ ఎమోజీని పోస్ట్ చేసింది."గత 20 ఏళ్లలో ఇదే బెస్ట్ లుక్" అని మరొకరు కామెంట్ పెట్టగా.. వర్కౌట్ చేయడం, డైట్ ఫాలో అవ్వడం వల్లనే ఇది సాధ్యమైందని జ్యోతిక సమాధానమిచ్చింది. బ్యూటీ సీక్రెట్ ఏంటని ఇంకో నెటిజన్ కామెంట్ పెట్టగా.. ఎల్లప్పుడూ తనను తాను హ్యాపీగా ఉంచుకోవడమే దీనికి కారణమని చెప్పింది. తన భర్త సూర్య కంటే 'డ్రాగన్' హీరో ప్రదీప్ రంగనాథన్, విజయ్ బెటర్ అంటూ ఓ నెటిజన్ ట్రోల్ చేయగా.. ఫన్నీగా ఉందనే అర్థం వచ్చేలా స్మైలీ ఎమోజీని రిప్లైగా పెట్టింది. అయితే ఆ వ్యక్తి వెంటనే తన కామెంట్ ను డిలీట్ చేసాడు. అప్పటికే ఈ కామెంట్స్, జ్యోతిక జవాబులు నెట్టింట వైరల్ గా మారాయి.

సినిమాల విషయానికొస్తే, రీఎంట్రీ తర్వాత జ్యోతిక బాలీవుడ్ మీద ఫోకస్ పెట్టింది. అజయ్ దేవగన్, ఆర్. మాధవన్ లతో కలిసి 'షైతాన్' అనే హారర్ మూవీలో నటించింది. దాదాపు 23 ఏళ్ళ తర్వాత జ్యో చేసిన హిందీ చిత్రమిది. బాక్సాఫీస్ దగ్గర మంచి విజయం సాధించింది. ఆ వెంటనే రాజ్ కుమార్ రావు 'శ్రీకాంత్' సినిమాలో కీలక పాత్ర పోషించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో రూపొందిన 'డబ్బా కార్టెల్' మూవీ ప్రముఖ ఓటీటీ ఫ్లాట్ ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28వ తేదీ నుంచి స్ట్రీమింగ్ కానుంది. ఇందులో సీనియర్ నటి షబానా అజ్మీ, 'అర్జున్ రెడ్డి' హీరోయిన్ షాలిని పాండే ఇతర పాత్రల్లో నటించారు.



## గుడ్ బ్యాడ్ అగ్లీ టీజర్ ముహూర్తం ఫిక్స్

అజిత్ పట్టుదల చిత్రం బాక్సా ఫీస్ వద్ద బోల్తా కొట్టింది. అజిత్ పడిన కష్టం అంతా కూడా వృథా అయింది. పట్టుదల సినిమాకు మిక్స్ టాక్ వచ్చింది. ఇక కోలీవుడ్‌లోనూ చెప్పుకోదగ్గ కలెక్షన్స్ రాలేదు. ఇక అజిత్ ఇప్పుడు గుడ్ బ్యాడ్ అగ్లీ అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు రాబోతోన్నాడు. ఏప్రిల్ నెలలో ఈ చిత్రాన్ని విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో చిత్రయూనిట్ టీజర్ అప్డేట్ వచ్చింది. అజిత్ ప్రస్తుతం గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీతో ఆడియెన్స్ ముందుకు రాబోతో న్నాడు. ఫిబ్రవరిలో అజిత్ పట్టుదల అంటూ ఆడియెన్స్ ముందుకు వచ్చాడు. కానీ ఈ మూవీ అంతగా హిట్టు కాలేదు. ఆడియెన్స్ నుంచి మిశ్రమ స్పందన రావడంతో బాక్సా ఫీస్ వద్ద పెద్దగా వసూళ్లను రాబట్టలేదు. ఇక కోలీవుడ్‌లోనూ పట్టుదల మూవీకి అంతగా కలెక్షన్స్ రాలేదు. ఇక ఇప్పుడు అజిత్ ఇంకో మూవీతో ప్రేక్షకుల ముందుకు రాబోతో న్నాడు. ఏప్రిల్ 10న అజిత్ గుడ్ బ్యాడ్ అగ్లీ మూవీ రాబోతోంది. ఏప్రిల్ 10న రాబో తోన్న ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ అప్డేట్ ఇచ్చారు. రేపు (ఫిబ్రవరి 28) సాయంత్రం టీజర్‌ను రిలీజ్ చేయబోతోన్నట్టుగా ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం 7 గంటల 3 నిమిషాలకు ముహూర్తం ఫిక్స్ చేసినట్టుగా చిత్రయూనిట్ ప్రకటించింది. మరి ఈ టీజర్‌ను పట్టే సినిమా మీద అందరికీ ఓ అంచనా ఏర్పడుతుంది. ఇంత వరకు ఈ మూవీ నుంచి ఎలాంటి హింట్ రాలేదు. అసలు అజిత్‌ను అధిక్ రవిచంద్రన్ ఎలా చూపిస్తాడు? తనకు ఎంతో ఇష్టమైన హీరో అని చెబుతుంటాడు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.